## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:364 | గురువారం ఆగస్ట్ 06, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

- మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణ.
- డీప్‌ఫేక్, జూహావీ కంటెంట్ నియంత్రణలో లోపాలు అంగీకారం.
- కేంద్ర ఐటీ శాఖ అధికారులతో మెటా ప్రతినిధుల కీలక సమావేశం.
- ప్రధాని మోదీ "జెన్ జీ" వీడియో తొలగింపుపై వివరణ కోరిన అధికారులు.
- సమావేశం అనంతరం జుకర్‌బర్గ్ క్షమాపణ తెలిపినట్లు సమాచారం.

2లో

## డాక్టర్ టోకెన్ కోసం 5 ఆన్‌లైన్ పేమెంట్..

### 8.18లక్షలు హాంఫట్!



- డాక్టర్ అపాయింట్‌మెంట్ పేరుతో మహిళను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు.
- రూ.5 యూపీఐ టోకెన్ చెల్లింపు చేయించిన తర్వాత ఖాళా ఖ ఫైల్ ఇన్‌స్టాల్ చేయించారు.
- మహిళ బ్యాంకు ఖాతా నుంచి రూ.8,18,405 అక్రమంగా డెబిట్.
- ఘటన మహారాష్ట్రలోని ఠాణే జిల్లా కల్యాణ్‌లో జరిగింది.

2లో

## భద్రాచలం వద్ద రెండో బ్రిడ్జి నిర్మాణం

### పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



భద్రాచలం రామాలయం దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం రెండో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2015లో గోదావరి పుష్కరాల సందర్భంగా వచ్చిన లక్షలాది మంది భక్తులకు ఒకే బ్రిడ్జి ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చాయని ప్రస్తావించారు. భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న రెండో బ్రిడ్జి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పేజి 2లో ▶

## సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ అభివృద్ధి

### వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టులకు ప్రణాళిక



- రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై చంద్రబాబు

సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

పేజి 2లో ▶

## తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర



- గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఎపికి అనుకూల నిర్ణయాలు
- 18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు

2లో

## మత్స్యకారులకు చారిత్రక భరోసా

### బీమా, సబ్సిడీ, భృతిలో కూటమి ప్రభుత్వ విప్లవాత్మక నిర్ణయాలు



- గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బీమా పరిహారాలన్నీ చెల్లింపు
- విద్యుత్ సబ్సిడీలో భారీ పెంపు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మత్స్యకారుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని కూటమి ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి అంశంలోనూ న్యాయం చేస్తూ, మత్స్యకార కుటుంబాలకు నిజమైన భరోసా కల్పిస్తున్నామన్నారు. మాటల్లో కాదు... చేతల్లో సంక్షేమాన్ని చూపించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మత్స్యకారుల బీమా పరిహారాలను పూర్తిగా చెల్లించడంతో పాటు, బీమా పథకాన్ని విస్తరించడం, విద్యుత్ సబ్సిడీని గణనీయంగా పెంచడం, వేట నిషేధ కాల భృతిని భారీగా పెంచి అందించడం వంటి అనేక చారిత్రక నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. గణాంకాలే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, గత ప్రభుత్వ వైఫల్యాలకు ప్రత్యక్ష సాక్ష్యాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

పేజి 2లో ▶

## గోదావరి పుష్కరాలు -2027 ఏర్పాట్లపై సమీక్ష



గోదావరి పుష్కరాలు -2027 ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుండి జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్,గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి ,వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ లతో కలిసి బుధవారం సంబంధిత శాఖల అధికారులు,

పేజి 2లో ▶

## డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం

- ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటు
- విశాఖలో సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్





ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటును అందిస్తోందన్నారు. సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఏపీ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను స్వాగతిస్తున్నామని చెప్పారు.

పేజి 2లో ▶

## 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

### కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు



- ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి
- అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- 22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి
- జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ

పేజి 2లో ▶

# సంపాదకీయం

## బంకీపూర్: మోదీ సర్కార్‌కు మరో పాఠం

కాక్రోచ్ జనతా పార్టీ పేరిట దేశ రాజధాని ఢిల్లీలో వేలాది విద్యార్థులు, ఇతరేతర శక్తులు రగిల్చిన ఆందోళన చల్లారి వారం రోజులు దాటినప్పటికీ దాని ప్రకంపనలు ఇంకా సమసిపోలేదు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత పరిస్థితి పూర్తిగా సద్దుమణగడం లేదు. విద్యార్థులపై లాఠీచార్జి, పెల్లెట్లను ప్రయోగించినందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ పార్లమెంటును ప్రతిపక్షాలు స్తంభింపజేస్తున్నాయి. చిన్నా చితక బిల్లులు తప్ప కీలక బిల్లులను ప్రవేశ పెట్టలేకపోతున్న ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో పార్లమెంటును నిరవధికంగా వాయిదా వేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులపై లాఠీచార్జి దృశ్యాలు మాకెందుకు చూపిస్తున్నారు.. మా టైమ్ వేస్ట్ చేయకండి.. అని రెండు వారాల క్రితం వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వానికి వీలు కల్పిస్తున్నారు. కేంద్రమే ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించినందువల్ల తలెత్తుకుని తిరిగే దారి ప్రభుత్వానికి ఆయన కల్పిస్తున్నట్లున్నారు. ఒకవైపు తన అభిమానులు, బీజేపీ నేతలు విద్యార్థులను రకరకాల పదజాలంతో దూషిస్తున్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో పెద్ద హృదయంతో వారిని తాను క్షమించానని ప్రకటించారు. అయినా ఈ ప్రకటన అనుకున్నంత సానుకూల ఫలితాలు ఇవ్వలేదు. పార్లమెంటుకు మోదీ, అమిత్ షాలు వస్తున్నారే కానీ ఉభయ సభలకు హాజరయ్యే సావకాశం వారికి లభించడం లేదు. ఆశ్చర్యకరమైనదేమంటే హోంమంత్రి అసలు నార్త్ బ్లాక్ (హోం మంత్రిత్వశాఖ నెలవు)కే రావడం లేదని, ఒకటి రెండు ముఖ్యమైన సమావేశాలు పార్లమెంటులో తన గదిలోనే నిర్వహిస్తున్నారని అధికారులే చెబుతున్నారు. ఈ సంక్షోభ సమయంలో మోదీని బాగా సంతోషపెట్టిన ఘటన ఒకటే. అది-- ఆంధ్రప్రదేశ్‌లో భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ఆయనను నృత్యగీతాలతో, ప్రశంసల కుంభవృష్టితో అలరించడం! మళ్లీ ఢిల్లీ తిరిగి రాగానే పరిస్థితిలో అదే వేడి!

ఈ సంక్షుభిత సమయం ఎంతకాలం ఉంటుందో తెలియదు కానీ, ఇదే సమయంలో వచ్చిన మూడు అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలలో రాబోయే మార్పును సూచిస్తున్నాయని అనేక మంది పరిశీలకులు చెబుతున్నారు-- ముఖ్యంగా బిహార్‌లోని బంకీపూర్ నియోజకవర్గ ఎన్నికల ఫలితాలు. బిహార్ రాజధాని పాట్నా సాహెబ్ లోక్‌సభ పరిధిలో ఒక నియోజకవర్గమైన బంకీపూర్ కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనకు కేంద్రంగా మారింది. ఇటీవల నీట్ ప్రశ్నపత్రాల లీక్ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో విద్యార్థులు వీధుల్లోకి రాగా, పాట్నాలో దాని ఉధృతి తీవ్రంగా కనిపించింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ బంకీపూర్‌లో కేంద్రీకృతమైన కాలేజీల్లో, హాస్టళ్లలో ఉన్న వేలాది విద్యార్థులు ఊరేగింపుగా దూసుకువచ్చారు. సిటీలో విద్యార్థులు కోచింగ్ తీసుకునే కేంద్రాలు అధికంగా ఉన్న అశోక్‌రాజ్‌పథ్, బోరింగ్ రోడ్లలో జనజీవనం స్తంభించిపోయింది. సివాన్, ఇతర కీలక జిల్లాల్లో నిరసన హింసాత్మకంగా మారింది. లాఠీచార్జిలు రాళ్లు రువ్వడం, బాష్పవాయువు, నీటి క్యానన్లను ప్రయోగించడం, పోలీసు జీపులను దహనం చేయడం, జాతీయ రహదారులను దిగ్బంధనం చేయడం వంటి సంఘటనలు జరిగాయి. ఏకే--47తో కాల్పులు జరపడంతో విద్యార్థులు గాయపడ్డ వీడియోలు ప్రచారమయ్యాయి.

### తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు

## రద్దుచేసే కుట్ర

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు

కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టాడు.కాళేశ్వరం, సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కొండని ప్రతిపాదించారు. దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని జిఆర్ఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆర్ఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేందప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆర్ఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆర్ఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది మీకు. త్యాగాల పునాదుల మీద, పోరాటాల మీద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా మీకు క్లియరెన్స్‌లు తేలేదు. మీరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆర్ఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్లు వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

## సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖపట్నం రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖపట్నం రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీలపై దృష్టి సారించాలని అన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలని సీఎం సూచించారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ. 9.50 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించేలా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు. రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు.. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖ రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వ ఆలోచన. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని.. ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ ఉండాలన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలన్నారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. నిధుల కన్వర్జ÷న్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలన్నారు.

## మత్స్యకారులకు చారిత్రక భరోసా

మొదటి పేజీ తరువాయి

మత్స్యకారులకు నిజమైన మేలు జరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వాల హయాంలోనే జరిగిందని, మత్స్యకారుల సంక్షేమాన్ని రాజకీయాల కోసం కాకుండా బాధ్యతగా భావించి పనిచేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను అన్ని విధాలా నిరాశపరిచింది. మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందాల్సిన బీమా పరిహారాలు, నష్టపరిహారాలను సైతం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవాల్సిన సమయంలో కూడా ఆ ప్రభుత్వం మానవత్వం చూపలేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన బీమా పరిహారాలన్నింటినీ చెల్లించి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాం. ఈ బీమా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,56,66,000, కేంద్ర ప్రభుత్వం రూ.4,20,00,000 వెచ్చిస్తూ, మొత్తం రూ.6,76,66,000తో మత్స్యకార కుటుంబాలకు రక్షణ కల్పిస్తోంది. అంతేకాదు, కేవలం సంప్రదాయ మత్స్యకారులకే కాకుండా అర్హులైన మత్స్యరంగ అనుబంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధిలోకి తీసుకువచ్చి, వారి కుటుంబాలకు భరోసా కల్పించే చారిత్రక నిర్ణయం తీసుకున్నాం. గత ప్రభుత్వంతో పోలిస్తే మత్స్యకారుల బీమా పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, గతంలో 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మత్స్యకారులకు మాత్రమే బీమా వర్తించేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వయోపరిమితిని 18 నుంచి 70 సంవత్సరాలకు పెంచి మరింత మంది మత్స్యకారులకు భరోసా కల్పించామని చెప్పారు.గతంలో ఈ పథకం కేవలం సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు మాత్రమే పరిమితమై ఉండేదని, ప్రస్తుతం సముద్ర మత్స్యకారులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో చేపల వేట, చేపల పెంపకంపై ఆధారపడిన మత్స్యకారులకు కూడా బీమా వర్తించేలా విస్తరించామని మంత్రి వివరించారు. గతంలో సుమారు 1.30 లక్షల కుటుంబాలకు మాత్రమే రూ.5 లక్షల బీమా సౌకర్యం అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం పథకాన్ని విస్తరించి సుమారు 8 లక్షల మంది వరకు బీమా రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా, గత ప్రభుత్వంలో వేట చేస్తున్న సమయంలో మరణించినప్పుడే రూ.5 లక్షల బీమా పరిహారం లభించేదని, కానీ కూటమి ప్రభుత్వం ఆ పరిమితిని తొలగించి ఫిషింగ్ కార్యకలాపాల్లో ఉన్న సమయంలోనైనా, ఇంటి వద్ద ఉన్నప్పుడైనా, ఏ కారణంతో మరణించినా అర్హులైన మత్స్యకార కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ప్రయోజనం అందేలా చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. గతంలో ఈ పథకం ప్రత్యక్షంగా చేపల వేటలో పాల్గొనే మత్స్యకారులకు మాత్రమే పరిమితమై ఉండేదని, ఇప్పుడు రొయ్యల పరిశ్రమలు, ఫీడ్ పరిశ్రమలు, రొయ్యలు, చేపల చెరువులు తదితర మత్స్యరంగ అనుబంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధిలోకి తీసుకొచ్చామని తెలిపారు. ఆర్థికంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, మత్స్యకారులు, మత్స్యరంగ కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా రూ.6.82 కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మందికి బీమా రక్షణ కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

### గోదావరి పుష్కరాలు -2027

## ఏర్పాట్లపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి

ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా స్నాన ఘాట్ల ఏర్పాట్లు, ఘాట్లలో మౌలిక సదుపాయాలు, ఆయా ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, రవాణా, భద్రత, తదితర ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమర్పించిన ప్రతిపాదనలపై సమీక్షించారు.ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా జిల్లాలో 28 స్నాన ఘాట్ల ఏర్పాటుకు గుర్తించామన్నారు. పోలవరం లో 20, కుక్కునూరు లో 3, వేలేరుపాడులో 5 ఘాట్ల ఏర్పాటు, ఆయా ఘాట్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

## భద్రాచలం వద్ద రెండో బ్రిడ్జి నిర్మాణం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా బ్రిడ్జి పనుల గురించి అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడారు. అమరావతి టూ జగదల్‌పూర్ జాతీయ రహదారిని భద్రాచలం మీదుగా ప్లాన్ చేసి రెండో బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ బ్రిడ్జి అప్రోచ్ వరద కోతకు గురవకుండా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ

నెలలో గోదావరి రెండో బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి ఈ బ్రిడ్జిని తీసుకువస్తామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగాయని అన్నారు. ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వయా భద్రాచలం వెళ్లే ప్రయాణికులకు ఈ రెండో బ్రిడ్జి ఎంతో సౌకర్యంగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## క్షమాపణ చెప్పిన మార్క్ జుకర్‌బర్గ్

మొదటి పేజీ తరువాయి

మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పారు. డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తి, చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ కంటెంట్ , ప్లాట్‌ఫామ్ నిర్వహణలో పొరపాట్లను అంగీకరించిన ఆయన.. క్షమాపణ చెప్పినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

అంతకుముందు మెటా (వీమ్ఘ) ప్రతినిధులు.. కేంద్ర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి మెటా తరఫున చీఫ్ గ్లోబల్ అఫైర్స్ ఆఫీసర్ జోయెల్ కాప్లన్‌తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. సుమారు 45 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ (గ్రావీ వీశీఉ) "జెన్ జీ" అవుట్‌రీచ్ వీడియో తొలగింపునకు గల కారణాలపై నిలదీసినట్లు తెలిసింది. అలాగే అభ్యంతరకర కంటెంట్ నియంత్రణలో మెటా వ్యవహరిస్తున్న తీరుపైనా వివరణ కోరినట్లు సమాచారం. ఈ సమావేశమైన కొద్ది సేపటికే మెటా అధినేత నుంచి క్షమాపణ ప్రకటన వచ్చింది.

## డాక్టర్ టోకెన్ కోసం 5 ఆన్‌లైన్ పేమెంట్..

మొదటి పేజీ తరువాయి

వైద్యుడిని కలిసేందుకు ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించిన ఓ మహిళ సైబర్ మోసానికి గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌లో చేసిన సూచన మేరకు డాక్టర్ టోకెన్ కోసం రూ.5 యూపీఐ పేమెంట్ చేసి తన ఖాతా నుంచి ఏకంగా రూ.8.18లక్షలు పోగొట్టుకున్నారు. మహారాష్ట్రలోని ఠాణే జిల్లా కల్యాణ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. వైద్యుడి కాంటాక్టు వివరాల కోసం ఓ మహిళ ఆన్‌లైన్‌లో శోధించారు. ఈ క్రమంలో అపాయింట్‌మెంట్ కోసం ఓ మొబైల్ నంబర్‌కు డయల్ చేశారు. లైన్‌లో ఉన్న ఓ వ్యక్తి హిందీలో మాట్లాడుతూ.. డాక్టర్‌గా పరిచయం చేసుకున్నాడు. ఆమె వాట్సప్ నంబర్‌ను తనకు పంపాలని, ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని సూచించాడు. దీంతో అతడు చెప్పినట్టే ఆమె చేశారు.

దీంతో పాటు ఓ ఏపీకే ఫైల్‌ను కూడా పంపి యూపీఐ ద్వారా తొలుత రూ.5 చెల్లించాలని కోరగా.. ఆమె అలాగే చేశారు. అనంతరం జులై 30న ఆమె తన అపాయింట్‌మెంట్ కోసం ఆస్పత్రికి వెళ్లగా.. అక్కడి సిబ్బంది సిస్టమ్‌లో చెక్ చేసి ఆమె పేరుతో ఎలాంటి బుకింగ్ లేదని చెప్పారు. అలాగే, ఆమె కాంటాక్టు చేసిన నంబర్లు నకిలీవని తేల్చడంతో అసలు మోసం బయటపడింది. ఈ క్రమంలోనే తన మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసిన ఏపీకే ఫైల్ కారణంగా తన ఖాతా నుంచి ఆగస్టు 2న రూ.8,18,405 డెబిట్ అయినట్లు ఆమె గుర్తించారు. అప్పటికే భారీగా మోసపోయానని గుర్తించిన ఆమె పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో

## ఏపీ యువత భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి

ఏఐ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐ ఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలను అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు, హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎ÷-లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.

### 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ

## అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి



మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. ÷-రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు.

22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశిరచిన 45 రోజుల గడువులోనే

అన్ని పక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# సమర్థవంతమైన ప్రజాపాలన దిశగా ప్రభుత్వం చర్యలు,

**•జైపూర్ మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ,**

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5, 2026:**





రాష్ట్రంలో సమర్థవంతమైన ప్రజాపాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొమురంభీమ్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. ఆరే. వెంకటేశ్వర్లు, జైపూర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల కోసం, ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన వీరోచిత పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు చరిత్ర అందించేలా కొమురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు 20 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, జైపూర్ మండలంలో కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు స్థల కేటాయింపుపై పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు, అర్హులకు రేషన్ కార్డులు అందించే చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింప చేయడం జరుగుతుందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలో గల పెంకుటిళ్లను పరిశీలించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. చెన్నూర్ మండలంలో దాదాపు 1 వేయి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని, నిబంధనల ప్రకారం నిర్మించిన ఇండ్లకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి.సి. రోడ్లు, మురుగు కాలువ వ్యవస్థ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని, విద్యకు ఉన్న శక్తి అనిర్వచనీయమైనదని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్య కోర్సులను అందించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, జర్మన్ భాష నేర్పించి విదేశాలలో గల ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జైపూర్ మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆదివాసి గిరిజనులు అడవి పై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ క్రమంలో వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అటవీ శాతాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో



**"సైబర్ క్రైమ్" పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహణ..**

*ZPHS-జమ్మికుంట (BOYS)*



**"సైబర్ క్రైమ్" పై అవగాహన సదస్సులో గా. × మరియు ఉపాధ్యాయ బృందం..**

*ZPHS-జమ్మికుంట (BOYS)*

**•"సైబర్ క్రైమ్" పై అవగాహన సదస్సు నిర్వహణ.**

**•తెలియని వ్యక్తులు ఓటిపి అడిగితే స్పందించవద్దు**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 ఆగస్టు**

సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ' అనేది తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆగస్టు నెలలో ప్రారంభించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం రోజున స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో జమ్మికుంట యస్.ఐ. రవి ఆద్వర్యంలో ఈ సదస్సు కార్యక్రమం నిర్వహించారు.

రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మరియు నకిలీ ట్రేడింగ్ యాప్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.

ఆగస్టు నెల పొడవునా పాఠశాలలు, కళాశాలలు, మరియు బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

డిజిటల్ అరెస్ట్ పట్ల అప్రమత్తత: పోలీసులు లేదా కేంద్ర సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి భయపెట్టే డిజిటల్ అరెస్ట్ మోసాల గురించి ప్రత్యేక హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ట్రేడింగ్ మోసాలు: తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసే నకిలీ ట్రేడింగ్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మీరు మోసపోతే ఏమి చేయాలి?ఒకవేళ మీరు లేదా మీ పరిచయస్తులు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. సంఘటన జరిగిన వెంటనే (గోల్డెన్ హవర్) ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు ఉపాధ్యాయులు రాం.రాజయ్య, కె.రవీందర్ రెడ్డి, యం. శ్రీనివాస్, యం.స్వామి, ప్రభాకర్, స్రవంతి, జ్యోతి, లక్ష్మి, వనజ, పద్మ, హేమలత, శైలజ, త్రివేణి, డి. వరదరాజు, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి,

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5, 2026:**





ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి కోటపల్లి, చెన్నూర్, భీమారం, జైపూర్ మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సి.సి. రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే సంవత్సరం జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పుష్కర ఘాట్ల ఏర్పాటు, అంతర్గత రహదారుల నిర్మాణం, ప్రజా సౌకర్యాల కల్పన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5, 2026:**



జిల్లాలో రెవెన్యూ, పౌర సరఫరాలకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ కోటపల్లి శివారులోని సర్వే నంబర్ 389లో 1.12 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించడం జరిగిందని, కార్యాలయ నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

చెన్నూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి చెన్నూర్ లోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యం తరలింపును ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని గోదాం నిర్వాహకులకు సూచించారు. వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం కోసం సరఫరా చేసే బియ్యాన్ని నాణ్యతతో సమయానికి పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. స్టేజ్-2 కాంట్రాక్టర్ తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి బియ్యం రవాణా, సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు.

అనంతరం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ధ్రువపత్రాల జారీని నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివి.. జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా ఆడెపు భాస్కర్

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా : ఆగస్టు 5**





జగిత్యాల మండలం పొలాస గ్రామంలో మహిళాభివృద్ధి, మరియు శిశుగు సంక్షేమ శాఖ ×జణా ఆధ్వర్యంలో పొలాస సెక్టార్ పరిధిలోని తల్లులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా ఆడెపు భాస్కర్, తహసీల్దార్ హకీమ్, అఏంం అధికారిణి జయప్రద, సర్పంచ్ శేఖర్ మరియు ఉప సర్పంచ్ తిరుపతి , గ్రామపంచాయతి వార్డ్ సభ్యులు కుర్మా రాజు, ఉప్పు కిషన్, జీపీ సెక్రటరీ సత్తిరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్లు, సూపెర్వైజర్లు, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అఏంం సూపెర్వైసోర్లు, మహిళా ఉద్యోగులు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.

జిల్లా సంక్షేమశాఖ అధికారి డా.భాస్కర్ మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తల్లిపాలు అమృతమనీ, అవి ప్రధానమన్నారు. తల్లిపాలు సమృద్ధిగా రావాలంటే తల్లి మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు.

ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తారన్నారు. ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, తల్లులు మరియు శిశువులకు అవసరమైన సహాయాన్ని అందించడం అని వివరించారు.

"జీవితానికి సుస్థిరమైన ప్రారంభం కోసం తల్లిపాలు అని పేర్కొంటూ, తల్లిపాల ప్రయోజనాలు వెల్లడించారు., పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించడం శిశువుకు అత్యుత్తమ రక్షణ అనీ, మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు., శిశువుకు సంపూర్ణ పోషకాహారం, రోగనిరోధక శక్తిని అందిస్తాయనీ, తల్లి-- శిశువు మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటుగా, తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

# తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం -- సీడీపీఓ మంగతార.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్):**



తల్లిపాలు శిశువులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని బూర్గంపాడు ప్రాజెక్టు సీడీపీఓ మంగతార అన్నారు. బుధవారం అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు రైతు వేదికలో మల్లెలమడుగు సెక్టార్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ మంగతార మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని, ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలను తప్పనిసరిగా అందించాలని సూచించారు. అనంతరం గర్భిణికి శ్రీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ధనలక్ష్మి, తుమ్మలచెరువు గ్రామ సర్పంచ్ నరేష్, గ్రామ కార్యదర్శి దినేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్):**



మణుగూరు: మణుగూరు ప్రాజెక్టు సెక్టార్ పరిధిలోని అన్నారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ అధికారి (సీడీపీఓ) జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ జయలక్ష్మి మాట్లాడుతూ "తల్లిపాలే తొలివరం -- తల్లిపాలే తొలి టీకా -- ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తల్లి తొలి అడుగు" అనే సందేశంతో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రిపాలు తప్పనిసరిగా పట్టించాలని, జననం నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని తెలిపారు.తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని, రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలోనే లభిస్తాయని వివరించారు. అనంతరం సూపర్వైజర్ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు బాలరాజు, అంగన్‌వాడీ టీచర్లు, సీహెచ్ కళావతి, బి. శ్రావణి, ఆశా ఆర్‌పీలు, గ్రామస్తులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# 2034 వరకు పాయం వెంకటేశ్వర్లే ఎమ్మెల్యే: గొడిశాల రామనాథం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్):**

2034 వరకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లనే ప్రజలు గెలిపిస్తారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఇంటింటికి నల్లా, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు.సింగరేణి ఓసీ--2 తిరిగి ప్రారంభం కావడం వల్ల వేలాది మందికి ఉపాధి లభిస్తుందని, ఇది ఎమ్మెల్యే పాయం కృషి ఫలితమేనని అన్నారు. 2029 ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీతో పాయం వెంకటేశ్వర్లను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తారని, బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ లేదని రామనాథం పేర్కొన్నారు.

# మోతీనగర్ డివిజన్‌లో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటన

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 6**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్ పరిధిలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం రోజున విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాండురంగానగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ శోభారాజన్ మరియు సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, కాలనీలోని పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.



ఈ సందర్భంగా పాండురంగానగర్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన రాజేశ్వరరావు కి, హాల్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, గతంలో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా గోడలు, పైకప్పు దెబ్బతిన్నాయని, ఫ్లోరింగ్ పూర్తిగా పాడైందని, విద్యుత్ వైరింగ్ ప్రమాదకరంగా మారిందని, తలుపులు, కిటికీలు శిథిలమయ్యాయని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ హాల్‌లో సామాజిక, సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నందున అత్యవసరంగా మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేయాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు జి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులకు అందజేయాల్సిన వినతిపత్రాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అందజేశారు. ఎంపీ అభివృద్ధి నిధులు లేదా సంబంధిత ప్రభుత్వ పథకాల ద్వారా కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరావు ఈ సమస్యను పార్లమెంట్ సభ్యుల ఈటెల రాజేందర్ అన్న దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం పాండురంగానగర్ బస్తీ దవాఖానను సందర్శించిన రాజేశ్వరరావు అక్కడి పరిస్థితులను పరిశీలించారు. దవాఖానలోని టాయిలెట్లు శిథిలావస్థలో ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నందున చికిత్స కోసం వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరావు , టాయిలెట్ల మరమ్మతులకు అవసరమైన నిధులను తన సొంతంగా అందించి, వీలైనంత త్వరగా వాటిని వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తానని ప్రకటించారు. తదనంతరం పాండురంగానగర్ శ్రీ పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన రాజేశ్వరరావు , కాలనీ వాసుల అభ్యర్థన మేరకు ఆలయానికి ఎలక్ట్రికల్ సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మోతి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎర్ర స్వామి, బిజెపి నాయకులు రమేష్ నాయర్,సద్గుణ రెడ్డి, భాస్కర్, ఫణి కుమార్, శ్రీ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడ్తాల్ ఎంఆర్వో కార్యాలయంలో సేవలపై నిర్లక్ష్యం..?

- అధికారుల తీరుపై ఎంఆర్పీఎస్ నాయకుడు కంద పెద్ద నర్సింహా ఆగ్రహం
- “తీరు మారకపోతే ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు” హెచ్చరిక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా ( ఆగష్టు 5)**



కడ్తాల్ ఎంఆర్వో కార్యాలయంలో ప్రజలకు అందాల్సిన రెవెన్యూ సేవలు సకాలంలో అందడం లేదని ఎంఆర్పీఎస్ నాయకుడు కంద పెద్ద నర్సింహా ఆరోపించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు తమ పనుల కోసం పలుమార్లు తిరగాల్సి వస్తోందని, అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యాలయంలో మధ్యవర్తులు (పైరవీకారులు) ప్రభావం అధికంగా ఉందని ఆయన ఆరోపిస్తూ, పారదర్శకతతో ప్రజలకు నేరుగా సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా, వివక్ష లేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని, కార్యాలయ పనితీరులో పారదర్శకత తీసుకురావాలని ఆయన కోరారు. అధికారుల తీరు మారకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మనం స్వతంత్రులం

- అస్పృశతా ఆర్థిక లింగపరమైన అసమానతలు లేని నూతన వ్యవస్థ నిర్మాణమే మన ప్రధాన అంశం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05**

ఎల్లారెడ్డిపేట పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలోప్రతి గ్రామముకు వెళ్లిమన మాదిగ కుల పెద్దలతోటి సమావేశం నిర్వహించి యువకులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానించి యువతరానికి ఎమ్మార్పీఎస్ లో అవకాశం కల్పించాలని ఆలోచనతోటి వాళ్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందిమన దేశంలో తరతరాలుగా కొనసాగుతున్న సాంఘిక సమానతను ఆర్థిక అసమానతలుఅలాగే లింగ వివక్షతకు గురవుతున్న వారిపై మనకంటే ముందు తరాల మహనీయులైన గౌతమ బుద్ధునుండి మొదలు కబీర్ సంతు రవిదాస్ వరకు అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే నుండి మొదలు అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వరకు



ఒక గొప్ప నూతన సమాజం కొరకు వాళ్ల జీవితం కాలంలోఅవిశ్రాంతంగా శ్రమించారు పోరాడారు ఆ మహనీయుల శ్రమ వారు చేసిన నాటి త్యాగాలి నేటి మన సమాజంలో ఎంతో కొంత మార్పులు రావడానికి దోహదం చేసింది ఇది ముమ్మాటికి వాస్తవము అనేది మన అందరికి తెలిసిందేమన దేశంలో దాదాపు 30 కోట్లకు పైగా ఉప్పు కూడా సమాజంలో అందరిలాగే గౌరవాన్ని అభివృద్ధిని పొందలేకపోతున్నారు ఈ దిశలో కూడా ప్రతి చోటా వివక్షత కొనసాగుతూనే ఉంది దానివల్ల ఇప్పటికి మన ఎస్సీలపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి అవి రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయిఅందుకని పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికే సబ్బండ కులాలను ఏకం చేయడానికి ఈ భారత దేశంలోశుభ పరిణామంఅందుకని సబ్బండ కులాల మహాజనులందరూ ఏకతాటి పైకి వచ్చి మహనీయులు కలలుగన్నమార్పును పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ద్వారా తీసుకొద్దామని ప్రతి పల్లె పల్లెనా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు నూతనంగావేయడం జరుగుతుందిఈరోజు బండ లింగంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడ ముంజ దేవయ్య మాదిగ ఉపాధ్యక్షులు కొత్తపెల్లి దేవరాజు మాదిగ ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల దేవయ్య మాదిగ జడల బాలరాజు మాదిగ సిరిసిల్ల రాజయ్య మాదిగ నారాయణపురం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుతాళ్ల పెల్లి బాల నరసింహాదిగఉపాధ్యక్షులు పెద్దల రాజ్యం మాదిగ
ప్రధాన కార్యదర్శి
తాళ్ల పెల్లి ఆంజనేయులు మాదిగ
కోరుట్ల పేట ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు
మోదెనపల్లి దేవరాజు మాదిగ
ఉపాధ్యక్షులు మిడిదొడ్డి రమేష్ మాదిగ
ప్రధాన కార్యదర్శి
సడిమెల సంతోష్ మాదిగ
బర్కుటి శివశంకర్ మాదిగ
కుల బంధువులందరూ పాల్గొన్నారు
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ
ఎం ఎస్ పి జిల్లా నాయకులు
మండల ఇంచార్జ్
అందే సామ్యూల్ మాదిగ ఎమ్మార్పీఎస్

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం

- ఆదివాసి ఉద్యోగుల సంఘం
- మహబూబాబాద్ జిల్లా

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం ఆగస్టు 5 బుధవారం**

ఆదివాసి ఉద్యోగుల సంఘం తుడుం దెబ్బ ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఈరోజు గంగారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు తుంచ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా అధిష్టానం పిలుపుమేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో అమలులో ఉన్న రాజ్యాంగబద్ధమైన ఆదివాసి చట్టాలు హక్కులను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ రాజ్యాంగ



పరిరక్షణ కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిప్యూటీ వార్డెన్ సువర్ణపాక పాపారావు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాము ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు ముడిగా రామచందర్ చుంచా మహేందర్ ముడిగ సుధాకర్ మోకాళ్ళ సమ్మయ్య చుంచ లక్ష్మీనారాయణ పెనక ప్రేమ్ సాగర్ ఈసం సంతోష్ వాసం రామ్మూర్తి కల్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డు తీరు ప్రశ్నార్థకం..!

- డీఈవో పేరు, ఫోన్ నంబర్ ఎక్కడ..? పీఐఓ హోదాపై స్పష్టత కావాలి..!
- కంద పెద్ద నర్సింహా పరిశీలన -- జనసముద్రం ప్రతినిధితో వెల్లడి

**రంగారెడ్డి జిల్లా జనసముద్రం ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా (ఆగష్టు 5)**

కడ్తాల్ మండల విద్యాధికారి (ఎంఈఓ ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం--2005 (ఆర్టీఐ ) బోర్డు పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయంలో ప్రదర్శించిన బోర్డులో అప్పీలేట్ అథారిటీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్









ఆఫీసర్,అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ వివరాలు పొందుపరిచినప్పటికీ, జిల్లా విద్యాశాఖాధికారి (డిఈఓ ) వివరాలు లేకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా కార్యాలయంలో బోర్డును పరిశీలించి, జనసముద్రం ప్రతినిధితో మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాలు ప్రజలకు స్పష్టంగా, చట్టబద్ధంగా అందుబాటులో ఉండాలని అన్నారు.

అలాగే, బోర్డులో పేర్కొన్న లిలిపబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ గా ఉన్న అధికారి ఏ హోదాలో నియమించబడ్డారు? ఆ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఏమిటి? అనే అంశాలపై కూడా స్పష్టత అవసరమని పేర్కొన్నారు.

ఆయన మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం, 2005లోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రజలకు అవసరమైన పరిపాలనా సమాచారం, అధికారుల వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉంచడం ప్రతి ప్రభుత్వ కార్యాలయ బాధ్యత అని గుర్తు చేశారు. కార్యాలయంలో ప్రదర్శించే ఆర్టీఐ బోర్డు కూడా సరైన, తాజా వివరాలతో ఉండాలని సూచించారు.

అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి, అవసరమైతే బోర్డులోని వివరాలను నవీకరించి, ప్రజలకు ఎటువంటి సందేహాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కంద పెద్ద నర్సింహా కోరారు.

# ఎన్‌హెచ్-563 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**జనసముద్రం న్యూస్‌జగిత్యాలజిల్లా :?- ఆగష్టు 5**

జాతీయ రహదారి ఎన్‌హెచ్-563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.

కోరుట్ల (101), తాటిపల్లి (85), చల్ గల్ (04) గ్రామాలకు చెందిన గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 189 మంది అవార్డుదారుల (కూఖుతీసవవం) కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా





కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి గారు విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, కలెక్టరేట్ జీ-సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ :05 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బనపల్లి ప్రసాద్ జిల్లావ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పూరి గుడిసెలు అర్హులైన లబ్ధిదారుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు తహసీల్దార్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు మండల స్థాయి సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూరి గుడిసెల సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు మండలాల వారీగా సర్వే ప్రగతిని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సర్వేను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు ప్రతి అర్హ కుటుంబం సర్వేలో నమోదయ్యేలా ఇంటింటికీ వెళ్లి సమగ్ర వివరాలను సేకరించాలని అర్హత ప్రమాణాలను నిశితంగా పరిశీలించి నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు సర్వేలో ఎలాంటి లోపాలు పొరపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు మండలాల వారీగా ఎల్-1 ఎల్-2 ఎల్-3 కేటగిరీలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటిని ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిశీలించి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు పెండింగ్‌కు గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ప్రతిరోజూ సర్వే పురోగతిని పర్యవేక్షిస్తూ నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు

సర్వే ప్రక్రియలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి పనులు నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు

సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని, సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేదా జాప్యానికి తావు ఉండరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నాణ్యత పారదర్శకత వేగం అనే మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు

# రక్తదాన శిబిరం,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5, 2026:**

భీమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ జెడ్పిటిసి జరుపుల రాజ్ కుమార్ నాయక్, నల్లాల రాజలింగు, ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు, రక్తదాన శిబిరాన్ని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రారంభించారు, ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సర్వోత్తమ్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు, రక్తదాన శిబిరంలో సుమారుగా 30 మంది రక్తదానం చేశారని, రక్తదాన శిబిరానికి సహకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి, వైద్యాధికారులకు, స్థానిక నాయకులకు, యువకులకు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు, భవిష్యత్తులో కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముందు ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోడేటి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్కమల్ల పున్నం చంద్, పుష్క మల్ల శ్రీనివాస్, కట్ట నాగరాజు, ఆవుల సురేష్, దాసరి ప్రకాష్, కొత్త సత్తిరెడ్డి పాల్గొన్నారు

# మంచిర్యాల జిల్లాలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి,

- ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5:**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన ఉన్నందున మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసి బిడ్డలు వేడుకలను తమ తమ గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న అన్నారు,



బుధవారం రోజున జైపూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు, రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మాట్లాడుతూ ఆదివాసీలు ఇంకా అనేక రకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9వ తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలో నీ హరిత ఫంక్షన్ హాల్ లో సభ ఏర్పాటు చేస్తున్నట్టు, మంచిర్యాల ఐ.బి, చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపడుతున్నట్టు ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నాయకులు భీమిని సంజీవ్, మనుబోతుల కుమార్, రాజబాబు, పాల్గొన్నారు

# శ్రీ రాజరాజేశ్వర పారా బైల్డ్ రైస్ మిల్లులో విజ్ లెన్స్ అధికారుల తనిఖీలు

- వివరాలను డి సి ఎస్ వో వెల్లడిస్తారని విజిలెన్స్ అధికారులు
- ఢిసి ఎస్ వో కు ఫోన్ చేస్తే
- సివిల్ సప్లై డి ఎం కు పోన్ చేయండన్నారు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 :**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులోని శ్రీ రాజరాజేశ్వర పారా బైల్డ్ రైస్ మిల్లులో స్టేట్ విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు,

బి ఆర్ఎస్ పార్టీ కె సి ఆర్ ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని దుమాల గ్రామ శివారులో పదిర గ్రామానికి చెందిన పదిమంది దళితులకు దళిత బంధు పథకం కింద మంజూరు చేసిన విజయలక్ష్మి పార బైల్డ్ రైస్ మిల్లును వారు నిర్వహించడంలేదు అట్టి రైస్ మిల్లును అద్దెకు తీసుకొని శ్రీ రాజరాజేశ్వర పారాబైల్డ్ రైస్ మిల్లు యజమాన్యాం వారు గోదాముగా వినియోగించుకుంటున్నామని జిల్లా డి సి ఎస్ వో అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలును





విజిలెన్స్ అధికారులకు చూపడంతో విజయలక్ష్మి పారాబైల్డ్ రైసు మిల్లును విజిలెన్స్ అధికారులు తనిఖీ లు చేశారు, ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధికారులను వివరణ వివరాలు వెల్లడించాలని కోరగా విజిలెన్స్ డి.ఎస్.పి విలేకరులతో మాట్లాడుతా తాము వివరాలను సేకరిస్తున్నామని తమ తనిఖీ పూర్తి కాలేదని పూర్తి చేసుకున్న తరువాత
డి సి ఎస్ ఓ వెల్లడిస్తారని చెప్పారు,
దీంతో మధ్యాహ్నం 3 :13 నుంచి 3 :26 వరకు 9 సార్లు, సాయంత్రం 5:55 గంటలకు పోన్ చేస్తే
జిల్లా సివిల్ సప్లై డిఎం 7995050723 కి ఫోన్ చేయండి వివరాలు వెల్లడిస్తారని చెప్పడంతో సాయంత్రం 5:57 గంటలకు ఫోన్ చేస్తే డి సి ఎస్ ఓ వెల్లడిస్తారన్నారు,
పూర్తి వివరాలను డిసిఎస్ఓ గాని డిఎం గాని విజిలెన్స్ అధికారులు గాని వెల్లడించలేకపోయారు,
తనిఖీ చేపట్టిన అదికారులు వివరాలు వెల్లడిస్తారని పోతే ఆయన వెల్లడిస్తారని ఈయన ఈయన వెల్లడిస్తారని ఆయన విలేకరుల పట్ల అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారు, వివరాలు వెల్లడించకపోవటంలో ఆంతర్యమేమీటో

# శీతాల పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**జనసముద్రం న్యూస్, మెట్‌పల్లి మండలం, ఆగస్టు 5:**



మెట్‌పల్లి మండలంలోని కేసీటీఆర్ తండాలో నిర్వహించిన శీతాల పండుగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శీతాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.
ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గ్రామ ప్రజలకు శీతాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్లూరి మహేందర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచడంలో ఉపాధ్యాయుల అలసత్వం

- మండిపడ్డ జిల్లా కలెక్టర్ హైమావతి

**జనసముద్రం న్యూస్ సిద్దిపేట ఆగస్టు 5: ( కోహెడ ప్రసాదరావు)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడంలో ఉపాధ్యాయుల అలసత్వం వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హైమావతి మండిపడ్డారు.
సిద్దిపేట జిల్లా కేంద్రంలో ని
టిటిసి భవనంలోని సమావేశ మందిరంలో ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హై స్కూల్ హెడ్మాస్టర్లు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించి విద్యాశాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ అత్యంత ముఖ్యమైనదని రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగి మంచి ఫలితాలను తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ లక్ష్యానికి అనుగుణంగా జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేసి నిర్లక్ష్యం వీడి ఎన్రోల్మెంట్ పెంచాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీ హైస్కూల్లో ప్రవేశానికి పోటీ ఎందుకు ఉందని ప్రశ్నించారు. సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హై స్కూల్లో ఎన్రోల్మెంట్ సరిగా లేదని మండిపడ్డారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అన్ని సక్రమంగా ఉన్నా కూడా ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేకపోవడం, నమ్మకం లేకపోవడంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కొంతమంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూనే



ప్రైవేట్ స్కూళ్లలో కూడా పనిచేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి విధుల్లో నుంచి తొలగించాలని డిఈఓ కు సూచించారు. టీచర్లు ఎంతమంది రోజు విధులకు హాజరవుతున్నారో ముఖ గుర్తింపు హాజరు ( ఎఫ్ ఆర్ ఎస్) వివరాలను సాయంత్రంలోగా అందించాలని అన్నారు. వారితోపాటు సిఆర్పి ల వివరాలను కూడా అందించాలని అన్నారు. ఇప్పటికే పాఠశాలలు పునః ప్రారంభమై ఒకటిన్నర నెలలు కలుస్తున్న రెండు, మూడు లెసన్స్ కూడా పూర్తి కాలేదని అన్నారు. ఒకటి, రెండు, మూడో తరగతి విద్యార్థులకు ఖచ్చితంగా చదవడం, రావడం రావాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి స్కూల్ వారీగా పూర్తి సమాచారం తన వద్ద ఉందని ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకొని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో విద్య గడించే వృద్ధిలోకి వచ్చే విధంగా ఉపాధ్యాయునలు పనిచేయాలని సూచించారు.
విద్యార్థుల ఆధార్ అప్డేట్ గురువారం లోగా పూర్తి చేయాలని అన్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి మళ్లీ అడ్మిషన్ చేయించాలని అన్నారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ ను, విద్యాబోధనను, మధ్యాహ్న భోజనం ను పర్యవేక్షించాలని డిఇఓ ను ఆదేశించారు. స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయుల మధ్య సహృద్భావ వాతావరణం ఉండాలని, సమన్వయంతో పాఠశాలలో ఉన్న వనరులతో విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఎక్కువ దృష్టి పెట్టి అదనపు సమయం కేటాయించాలని అన్నారు. ఉపాధ్యాయుల మధ్య పని విభజన ఉండాలని మధ్యాహ్న భోజన ప్రక్రియను ప్రతినెల ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షించాలని, మెనూ ప్రకారం కచ్చితంగా నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని అన్నారు.
శరీరక కసరత్తుతోనే మానసికంగా కూడా విద్యార్థులు చురుగ్గా తయారవుతారని, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, యోగ, ధ్యానంపై ఫోకస్ పెట్టాలని, ప్రతిరోజు పిఈటిలు, యోగ ఉపాధ్యాయులు క్రీడలు, యోగ, ధ్యానం అభ్యసన చేయించాలని, పీఈటీలు అందుబాటు లేకుంటే ఉపాధ్యాయులు ఆడించాలని అన్నారు.ఈనెల 15వ తారీకు వరకు యూనిఫార్మ్స్ వస్తాయని వాటిని విద్యార్థులకు అందించాలని అన్నారు. అలాగే టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందరికీ అందాయో లేదో చూసుకోవాలన్నారు. విద్యార్థుల కేంద్రంగా విద్య భోజనం చేసి ప్రతి ఒక్కరు పాస్ అయ్యేలా చూడాలని అదేవిధంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని అన్నారు. విద్యా రంగానికి సంబంధించిన అన్ని ఇండికేటర్స్ పెంచుతూ విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా విద్యాబోధన చేయాలని, ప్రతి మండలానికి ఒక పాఠశాలను ఇందిరానగర్ జడ్పీ స్కూల్ లాగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఏఎంఓ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ హెచ్ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ మరియు విడిజన్ -1 అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డీ..

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**







ఈరోజు కీసర డివిజన్ పరిధిలోని కీసర గ్రామంలో ఈ ఆదివారం వైభవంగా జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా, ఆలయాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ మరియు డివిజన్-1 అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డి పరిశీలించారు. ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లి కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు.
బోనాల పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక వసతులు, ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ కమిటీకి మరియు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనసముద్రంన్యూస్ కథనానికి వెంటనే స్పందించిన మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 5;**





మాచర్ల పట్టణం నుంచి పట్లవీడు-ముటుకూరు కు ప్రతిరోజూ తిరిగే ఆర్టీసీ బస్సు లో సీట్ల క్రింద చెత్తాచెదారం క్లీన్ చేయకుండా ఉండటాన్ని గమనించిన జనసముద్రంన్యూస్ తెలుగు దినపత్రిక మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి బి.హనుమంతరావు సమాచారాన్ని వెంటనే మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కి ఫోటో తీసి పంపించగా వెంటనే స్పందించిన డిపో మేనేజర్ బస్ ను గ్యారేజ్ కి పంపించి శుభ్రం చేయించటం జరిగింది. దీనికి ప్రయాణీకులు డిపో మేనేజర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత డ్రగ్స్,సైబర్ క్రైమ్ మోసాలకు దూరంగా ఉండాలి:-ఎస్సై బాలకృష్ణ






**జనసముద్రం న్యూస్ ఆగస్టు 05: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ దివాస్ జాగృత కార్యక్రమం ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు, ఆన్లైన్ గేమ్,సైబర్ క్రైమ్ మోసాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పెడదారిని పక్కనపెట్టి,చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల అధ్యక్షతన ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల భద్రత, రోడ్డు భద్రత అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. లైంగిక నేరస్తులపై సెక్సువల్ ఆఫండర్ షీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు.

# రాయదుర్గం గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 6**
శేరిలింగంపల్లి పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ రాయదుర్గం గౌడ్ సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఏఐసీసీ నాయకులు మధుయాష్కి గౌడ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు బుర్ర నర్సయ్య గౌడ్ , మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయండి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 5:**



ఉమ్మడి జైపూర్ మండలం నుండి భీమారం నూతన మండలం గా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తుందని, భీమారం మండల రైతుల శ్రేయస్సు దృష్ట్యా భీమారం మండలానికి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, బుధవారం రోజున జైపూర్ మండల కేంద్ర లో భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి - పున్నం చంద్, స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు

# వెలుగొండ గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**జనసముద్రం న్యూస్,**



బుగ్గారం మండలం వెలుగొండ గ్రామానికి చెందిన కొండపల్లి సంతోష్‌రావు గారి అన్న కొండపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో, టీపీసీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
అదే గ్రామానికి చెందిన వంటమనిషి రాజేందర్ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను కూడా జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# విడుదలకు ముందే మాకు చూపించండి.. 'రామాయణ' టీమ్‌కు హెచ్చరికలు

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు.



**ముందస్తు ప్రదర్శన కోసం డిమాండ్..**

ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. "మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలి" అని డిమాండ్ చేశారు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వచ్చిన వ్యతిరేకత నేపథ్యంలో.. ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రామాయణ' సినిమాలో కొన్ని సన్నివేశాలు/సంభాషణలు అభ్యంతరకరంగా ఉండే అవకాశం ఉందనే సమాచారం




తమకు అందిందని, అందుకే ముందుగానే స్క్రీనింగ్ నిర్వహించి వాటిని తొలగించాలని కోరుతున్నట్లు చెప్పారు. ఒకవేళ తమ అభ్యర్థనను మేకర్స్ పట్టించుకోకుండా.. సినిమాలో అభ్యంతరకర అంశాలు ఉంటే థియేటర్‌లలో నిరసనలు చేపడుతామని అర్జున్ కుమార్ హెచ్చరించారు.నితీశ్ తివారీ దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రని సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడిగా నటిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేశారు.

# వెంటనే తొలగించండి.. డీప్ ఫేక్ ఫొటోలపై మృణాల్ ఆగ్రహం



కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అప్పుడు సూర్య కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించా: జ్యోతిక



ఇండస్ట్రీలో క్యూట్ కపుల్ అనగానే గుర్తొచ్చేది సూర్య-జ్యోతికనే. సందర్భం వచ్చినప్పుడల్లా వీరిద్దరూ తమ ప్రేమను తెలుపుతూనే ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సూర్యతో తన బంధం, కెరీర్ ప్రారంభంలో ఉన్న పరిస్థితుల గురించి జ్యోతిక పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో సూర్య కంటే తానే ఎక్కువ సంపాదించినట్లు తెలిపారు. 'ఆ రోజుల్లో ఆయన పారితోషికం కంటే నా రెమ్యునరేషన్ మూడు రెట్లు ఎక్కువ. ఇప్పుడు అది 30 రెట్లు తగ్గింది' అని సరదాగా చెప్పారు."సూర్య ఒక నటుడిగానే కాకుండా భర్తగా చాలా గొప్ప వ్యక్తి. ఆయన మనసులో సమానత్వం మొదటి నుంచే ఉంది. అది సహజంగా పుట్టుకతోనే రావాలి. అమ్మాయిలకు వంట చేయడం రాకపోయినా.. ఏదైనా పని ఇష్టం లేదని చెప్పినా.. సరేనని వదిలేయడం అనేది సాధారణంగా మనం సినిమాల్లో చూస్తుంటాం కదా.. మా ఇంట్లో అచ్చం ఇలానే జరుగుతుంది. నేను ఫెమినిస్ట్‌గా మాట్లాడటం లేదు.. కానీ మా ఇంట్లో మేమిద్దరం సమానమే. సినిమా నిర్మాణం నుంచి పిల్లల పెంపకం, సెలవుల్లో తిరగడం వరకు ప్రతి విషయంలోనూ మేం కలిసే నిర్ణయం తీసుకుంటాం. ఒకరి ఎదుగుదలను చూసి మరొకరం ఆనందించడమే మాకు అత్యంత ఇష్టమైన పని" అని ఆమె చెప్పారు.ఆఫ్‌స్క్రీన్, ఆన్‌స్క్రీన్‌లో హిట్ జోడీ అయిన సూర్య, జ్యోతిక తమిళంలో 'పూవెల్లం కేట్టుప్పార్' మొదలుకొని ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించి, మెప్పించారు. ఈ సినిమా సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. 2006 సెప్టెంబర్ 11న వివాహం చేసుకున్నారు.

# 'బిగ్‌బాస్'.. క్రమశిక్షణ లేని ప్రవర్తనను అంగీకరించను: నాగార్జున



బుల్లితెర రియాలిటీ షో 'బిగ్‌బాస్' తెలుగు సీజన్-10 ముస్తాబవుతోంది. దీనికి సంబంధించిన ప్రోమో షూటింగ్‌ను టాలీవుడ్ అగ్రకథానాయకుడు నాగార్జున ఇటీవల పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ముచ్చటించారు. బిగ్‌బాస్ విశేషాలతో పాటు తన 100వ చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."ప్రోమో షూట్ చాలా బాగా జరిగింది. గత కొన్నేళ్లుగా నేను ఈ షోను హోస్ట్ చేస్తున్నా. ఇది పదో సీజన్ కావడంతో సరికొత్తగా, మరింత ఉన్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ఇతరుల ప్రవర్తనను నిర్ణయించడం, సూచనలు చేయడం నాకిష్టం ఉండదు. అందుకే మొదటి రెండు సీజన్లలో కొంచెం ఇబ్బందిగా అనిపించింది. ఆ తర్వాత షో ఫార్మాట్ అలవాటైంది. గత సీజన్ సూపర్ హిట్ కావడంతో, ప్రేక్షకుల డిమాండ్ మేరకు ఈసారి ఫిజికల్ టాస్కులు మరింత కఠినంగా ఉండబోతున్నాయి. షోలో కంటెస్టెంట్లు హద్దులు దాటి, క్రమశిక్షణ లేకుండా ప్రవర్తిస్తే అస్సలు అంగీకరించను" అని నాగార్జున పేర్కొన్నారు ఇక తన 100వ సినిమా గురించి నాగార్జున అప్‌డేట్ ఇచ్చారు. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను అభిమానుల ముందుకు తీసుకొస్తామని వెల్లడించారు.




# నేను సెంటిమెంట్స్ నమ్మను: వరుణ్ తేజ్

వరుణ్.. రితికా నాయక్ జంటగా నటించిన చిత్రం 'కొరియన్ కనకరాజు' మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా భీమవరంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. తాను సెంటిమెంట్స్ నమ్మనని చెప్పారు. కానీ, 2018లో 'తొలిప్రేమ' సినిమా ఈవెంట్‌కు భీమవరం వచ్చానని.. మళ్లీ ఇప్పుడు ఈ చిత్రం కోసం వచ్చినట్లు చెప్పారు. ఆ సినిమాలానే 'కొరియన్ కనకరాజు' కూడా తన కెరీర్‌లో నిలిచిపోతుందని అన్నారు.

# 'రామాయణ' సినిమాను 'ఆదిపురుష్'తో పోల్చొద్దు: రచయిత మనోజ్



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటి నుంచి వార్తల్లో నిలుస్తోంది. గతంలో వచ్చిన 'ఆదిపురుష్'తో ఈ చిత్రాన్ని పోలుస్తూ కొందరు పోస్టులు పెడుతున్నారు. తాజాగా ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో 'ఆదిపురుష్' రచయిత మనోజ్ దీనిపై మాట్లాడారు. 'రామాయణ'లో రావణుడి పాత్ర పోషించిన యశ్‌పై ప్రశంసలు కురిపించారు."యశ్ చాలా మంచి నటుడు. అందులో ఎలాంటి సందేహం లేదు. మన భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లే ఏ సినిమాకైనా నా పూర్తి మద్దతు ఉంటుంది. 'రామాయణ' మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చొద్దు. అది ప్రేక్షకుల అంచనాలను అందుకోలేపోయింది. ఆ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారు. అయితే, 'ఆదిపురుష్' సంగీతం మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు రామాయణ మ్యూజిక్ కూడా హిట్ కావడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని మనోజ్ తెలిపారు.రణ్‌బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్న రామాయణ చిత్రం రెండు భాగాలుగా రానుంది. ఇప్పటికే రెండో భాగం కూడా 50 శాతం షూటింగ్ పూర్తయినట్లు రణ్‌బీర్ తెలిపారు. రామాయణ లాంటి గొప్ప కథను 10 భాగాలు తీయొచ్చని రెండు భాగాల్లోనే నితీశ్ తివారీ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని ప్రశంసించారు. దీపావళికి ఈ సినిమా మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఒకే ఏడాది రెండు పార్ట్‌లు.. కొత్త సినిమా ప్రకటించిన సందీప్ కిషన్




యంగ్ హీరో సందీప్ కిషన్ కొత్త ప్రయోగం చేయనున్నారు. 'సూపర్ సుబ్బు'లో టీచర్‌గా ప్రేక్షకులను అలరించిన ఆయన.. ఇప్పుడు కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఫాంటసీ అడ్వెంచర్ సినిమాతో రానున్నట్లు తెలిపారు. రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదల కానుంది.యుగంధర్ ముని దర్శకత్వంలో రానున్న ఈ సినిమాకు 'కరికాల - ఎ మ్యాజికల్ వరల్డ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. రెండు భాగాల విడుదల తేదీలను తెలుపుతూ నేడు ఫస్ట్‌లుక్‌ను పంచుకున్నారు. మొదటి పార్ట్ వచ్చే ఏడాది జులై 2న విడుదల కానుండగా.. 2027 అక్టోబర్ 28న రెండో భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కిస్తున్నట్లు టీమ్ తెలిపింది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను పంచుకోనున్నారు.ప్రస్తుతం 'సిగ్మా' విడుదల కోసం సందీప్ కిషన్ ఎదురు చూస్తున్నారు. విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. జులై 31న 'సిగ్మా' విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల ఇది వాయిదా పడింది.

# ఎరుపెక్కిన సముద్రం







- శాంతించిన వశిష్ట గోదావరి
- పంటు రాకపోకలు పునరుద్ధరణ

**నరసాపురం ఆగష్టు 05 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలంలోని చిన్న మైనవాని లంక సముద్ర తీర ప్రాంతంలో సముద్ర జలాలు ఎరుపు రంగులో కనిపించడం స్థానికులను, మత్స్యకారులను ఆందోళనకు గురిచేసింది. ఈ అసాధారణ దృశ్యాన్ని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తీర ప్రాంతానికి చేరుకున్నారు. సముద్ర జలాలు ఎరుపు రంగులోకి మారడానికి ఆల్గీ (సూక్ష్మజీవుల) విస్తరణ లేదా ఇతర సహజ కారణాలు ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. అయితే దీనిపై సంబంధిత మత్స్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలించి అసలు కారణాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.
ఈ ఘటన నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచనలు పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు.

**నరసాపురం సఖినేటిపల్లి**

గత కొద్ది రోజులుగా వరద ఉద్ధృతితో ఉప్పొంగిన వశిష్ట గోదావరి నది ప్రవాహం క్రమంగా శాంతించడంతో నరసాపురంసఖినేటిపల్లి మధ్య పంటు (ఫెర్రీ) రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి.
గోదావరి నీటి మట్టం తగ్గడంతో అధికారులు పరిస్థితిని సమీక్షించి పంటు సేవలకు అనుమతి ఇచ్చారు.
దీంతో ఇరువైపుల ప్రజలు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. వరదల కారణంగా నిలిచిపోయిన రాకపోకలు పునరుద్ధరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు భద్రతా నిబంధనలు పాటించాలని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు.

# 18వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 05;**

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి 18వ వార్డులో బుధవారం జరిగిన ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రెండేళ్ల పాలన లో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వార్డు లోని ప్రజలకు వివరించారు.
ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, 89వ బూత్ ఇంచార్జ్ కొమెర ఈశ్వర్, యూనిట్ ఇంచార్జ్ మాచర్ల వాసు, మంజుల అంజి పలువురు టిడిపి నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రబాలెం గ్రామంలో తిరిగిన స్వచ్ఛ రథం




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 05;**

స్వచ్ఛాంధ్రప్రదేశ్ లో భాగంగా ఏపీ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన స్వచ్ఛరథం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోని వీధి వీధి లో బుధవారం తిరిగి అట్ట పెట్టెలు, పాత సామాన్లు స్వీకరించి నగదు ఇవ్వడం జరిగింది.

# ప్రజా సంక్షేమం,అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

## యనుమల మదన్ మోహన్





**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**

ఇంటింటికి టిడిపి- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి ప్రజా సంక్షేమశీ, కార్యక్రమం లో భాగంగా అనంతపురం మరియుచౌటపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.
ఈ సందర్భంగా యనుమల మదన్ మోహన్ ప్రతి ఇంటి గడప వద్ద ప్రజలును ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు వింటూ ప్రజలతో మమేకమయ్యారు.
రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే కాలంలో చేయు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ప్రజల సమస్యలు సానుకూలంగా విని మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారితో మాట్లాడి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పలాలు ప్రతిగడపకు చేర్చడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమపాలలో అందిస్తూ ప్రగతి పదంలో నడుపుతున్నాడని దేశంలోనే మన రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యనుమల మదన్ మోహన్ కి ఆత్మీయ స్వాగతం పలికి దుశ్యాలవులతో మరియు గజమాలతో సత్కరించి కూటమి ప్రభుత్వ పని తీరుపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య,గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్,దేవా,రమణ,ఓబులేసు,చలపతి,శ్రీరాములు, శ్రీను,రమ్య, పూజ టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# సీతానగరంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 05/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల కేంద్రంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో గడప గడపకు తిరిగారు.
ఈ సందర్భంగా ప్రజల సమస్యలను, సంక్షేమ పథకాల అమలు తీరును నేరుగా అడిగి తెలుసుకున్న ఆయన, గ్రామాభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు గెడ్డం తిమ్మారావు, గద్దె నళిని, వలవల రాజా, పెందుర్తి అచ్చుయ్య, ఒబినేని కృష్ణ చైతన్య, సంగని చిన్న పోశయ్య, కాండ్రు శేఖర్, చిట్టూరి రంగారావు, పెందుర్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

# యర్రబాలెంలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 05;**



కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ యర్రబాలెం గ్రామంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంచార్జ్ రొండి ఆంజినేయులు మాట్లాడుతూ.. రెండేళ్ల పాలన లో కూటమి ప్రభుత్వం, మాచర్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ, రాయంకుల వెంకట్రావు (రేషన్ డీలర్), అలవాల రామారావు, నలబోతుల బసవయ్య, కృష్ణయ్య, వీరయ్య, చిన్న కనకయ్య, గోనుగుంట్ల నాగేశ్వరరావు, పాటి వెంకటేశ్వర్లు, పాటి బుజ్జోడు, ఉప్పుతోళ్ళ చిన్న యల్లమంద, ఆవుల వెంకట కృష్ణారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధిలో జూలకంటి నాగిరెడ్డి మార్క్..!

- విజ్ఞాన జ్యోతికి వంద సంవత్సరాలు పూర్తి..!
- తుమ్మకోట పాఠశాల శతాబ్ది వేడుకల్లో జూలకంటి బ్రహ్మనందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం, ఆగష్టు 05;**

వెనుకబడి పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి తనదైన మార్క్ వేసుకొన్న మహనీయులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి అని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తు చేశారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మకోట గ్రామంలో గల ఎంపీపీ స్కూల్ శతాబ్ది వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే



మాట్లాడారు. వందేళ్ల క్రితమే గ్రామంలో విజ్ఞాన జ్యోతులు వెలిగాయని, ఎందరినో తీర్చిన ఈ ప్రభుత్వ పాఠశాల నియోజకవర్గానికే ఆదర్శమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తుస్తోందని, దార్శనికులైన ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు, సాంకేతికతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో విద్యా వ్యాప్తికి, విద్యాలయాల అభివృద్ధికి తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి చేసిన కృషి తనకెంతో గర్వకారణమని కొనియాడారు. ఈ పాఠశాలలోనే 50 ఏళ్ల క్రితం నాగిరెడ్డి చేపట్టిన పాఠశాల భవన నిర్మాణం నేటికీ చెక్కుచెదరలేదని, వంద సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా తాను హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి నేటికీ పాటుపడుతున్న గ్రామస్తులకు, పూర్వ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు
ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోట్ల నరసింహారావు, నరాల అంకారావు, గొంటు
సుమంత్ రెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, రామకృష్ణ, మందలపు హనిమిరెడ్డి, పోట్ల సతీష్, లింగా మాధవరావు, బ్రహ్మయ్య యాదవ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరికపూడిశెల నిర్మాణమే నా జీవితాశయం..!



- లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునర్జీవం..!
- వర్షాభావ పరిస్థితిని అధిగమించేలా చర్యలు..!
- ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి దిశానిర్ధేశం..!

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 05;**

పల్నాడు ప్రజల దశాబ్దాల కల వరికపూడిశెల నిర్మాణం తన జీవితాశయమని, అన్ని అనుమతులతో వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం వెల్దుర్తి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేజర్,మైనర్ ఇరిగేషన్, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేజర్, మైనర్ పంట కాలువల పనితీరు, మరమ్మత్తులు,చెరువు కట్టలు, వాగుల పరిరక్షణ, చెరువుల్లో నీటిని నింపడం, ఎన్ఎస్పీ ఆయకట్టు పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనితీరు వంటి పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణను అటకెక్కించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బుగ్గవాగు రిజర్వాయర్ ప్రాజెక్టు 4గేట్ల మరమత్తులకు నిధులు కేటాయించి, రూ. 1.40 కోట్లతో కొత్తగా క్రస్టు గేట్లను ఏర్పాటు చేశామన్నారు. మరో 2 గేట్ల ఏర్పాటుకు టెండర్లు ముగిశాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, నిర్వహణ బాధ్యతలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని చెప్పారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు.

**లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునర్జీవం..!**

నియోజకవర్గ పరిధిలోని 7 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అనుపు, కొప్పునూరు,నారాయణరెడ్డిపురం,ఏకోనాంపేట,తాళ్ల పల్లి, పేటసన్నెగండ్ల, జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కించి, రైతాంగానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ.7 కోట్ల నిధులతో ఆ ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. రూ. 77 కోట్ల నిధులతో దశాబ్ద కాలం పాటు ఆ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ బాధ్యతలను తీసుకోనున్నట్లు చెప్పారు. దీనిపై ఇప్పటికే ప్రతిపాదనలను తయారు చేసి ప్రభుత్వానికి అందజేశామని పేర్కొన్నారు. రూ. 17 కోట్లతో మరోవైపు ధర్మవరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. అలానే చెరువుల అభివృద్ధికి రూ. 4.60 కోట్లతో మరమత్తు పనులకు శ్రీకరం చుట్టనున్నామని తెలిపారు.

**వర్షాబావ పరిస్థితిని అధిగమించేలా చర్యలు..!**

ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన ఎల్నినో పరిస్థితిని అధిగమించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు.
ఎగువ కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద నీటిని చెరువులు, కుంటలు నింపుకొని సాగు,తాగునీటి అవసరాలు తీరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.
ఎన్ఎస్పి కుడి కాలువ ఆయకట్టు రైతులకు సాగునీటి సంరక్షణ పై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికీ తాగునీటి అవసరాల కోసం కూటమి ప్రభుత్వం 1.865 టీఎంసీల సాగర్ జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. ఆరుదల పంటల వైపు రైతులు అడుగులు వేయాలని, ప్రతి నీటి బొట్టును వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.

# కేజీబీవీ హాస్టల్‌లో తాత్కాలిక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పుల్లలచెరువు, జనసముద్రం న్యూస్, ఆగస్టు 6**

పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేటాయించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్‌లో తాత్కాలిక ప్రాతిపదికన పలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానికంగా అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్టల్‌లో విద్యార్థినులకు మెరుగైన సేవలు అందించేందుకు వంటమనిషి, సహాయ వంటమనిషి, చౌకీదార్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్థానిక ప్రాంతానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.అలాగే హాస్టల్ నిర్వహణ కోసం వార్డెన్ పోస్టును కూడా తాత్కాలికంగా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వార్డెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత అర్హతలు కలిగి ఉండాలని సూచించారు.
అదేవిధంగా పార్ట్‌టైం టీచర్ పోస్టుకు బి.ఎడ్




(B.Ed) అర్హత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుల్లలచెరువు ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపిక పూర్తిగా నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని, ఎంపికైన వారికి మాత్రమే సమాచారం అందజేయబడుతుందని తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థినులకు నాణ్యమైన సేవలు అందించడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశమని, స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.

# లోకోస్ యాప్‌పై గ్రామ సంఘ సహాయకులకు శిక్షణ





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 05/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో శ్రీమతి కందికట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో 59 మంది గ్రామ సంఘం సహాయకులకు లోకోస్ యాప్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం సూరమ్మ యాప్ విధి విధానాలను వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించగా, ట్రైనింగ్ ఆఫ్ ది ట్రైనర్ పద్మారావు స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల నమోదుపై శిక్షణ ఇచ్చారు. సంఘాల మూలనిధులు, లాభనష్టాలు, అప్పులు, పొదుపులు, డిపాజిట్ల వివరాలను యాప్‌లో ఎలా నమోదు చేయాలో ఫార్మాట్ల ద్వారా వివరించారు. 2026 జూన్ 30 నాటి ఆర్థిక నిల్వలను కట్ ఆఫ్ షీట్లలో నమోదు చేసి సర్వర్‌కు పంపాలని, జూలై 2026 నుండి ప్రతి నెల సమావేశాల వివరాలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో-ఆర్డినేటర్లు హరిబాబు, తిలక్, ధారా లక్ష్మి మరియు వీఓఏలు పాల్గొన్నారు.

# మారేళ్ళ గురు ప్రసాద్ కి డాక్టరేట్ ప్రధానం



**నెల్లూరు, ఆగస్టు 5, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరులో సింహపురి వైద్య సేవాసమితి ఆధ్వర్యంలోని జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న మారెళ్ళ గురు ప్రసాద్ కి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అంత్రోపాలజీ (మానవ శాస్త్రం)విభాగం వారు "ఆంధ్రప్రదేశ్ యానాదుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను, ఆస్ట్రేలియాన్ అబోర్జినిస్ అనే గిరిజన తెగ మధ్య ఉన్న సారూప్యత" పై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది .

ఈ పరిశోధనకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సీప్ స్టడీస్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పద్మజ పరిశోధన పర్యవేక్షరాలుగా వ్యవహరించటం జరిగినది.

గత అనేక సంవత్సరములుగా జయభారత్ హాస్పిటల్ కేంద్రంగా నెల్లూరులోని యానాదులకు విద్యా, వైద్య,ఆరోగ్యం మొదలైన రంగాలలో గురుప్రసాద్ సింహపురి వైద్య సేవ సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా సింహపురి వైద్య సేవాసమితి నిర్వాహకులు, స్నేహితులు, గిరిజన సంఘ నాయకులు మరియు జయభారత్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది గురుప్రసాద్ ని అభినందించడం జరిగినది.

# అమరావతి ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయి పోటీలు




- 12 క్రీడా విభాగాల్లో ప్రతిభకు వేదిక
- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 05,**

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అమరావతి ఛాంపియన్‌షిప్' జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఆగస్టు 5 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు, జిల్లాలోని క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. మొత్తం 12 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ వయో విభాగాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుందని వివరించారు, పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు, అర్హులైన క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా స్థాయిలో రాణించాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు.

# 14.50 కోట్లతో బుచ్చిరెడ్డిపాలెం బాంబే హైవే రోడ్ ఆధునీకరణకు నేషనల్ హైవే అథారిటీ ఆమోదం..

- రూ.4.28 కోట్లతో పడుగుపాడు లో అభివృద్ధి.
- ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**నెల్లూరు, ఆగస్టు 5, జనసముద్రంజిల్లా ప్రతినిధి**

కోవూరు మండలం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో ముంబై జాతీయ రహదారి రు.14 కోట్లు తో ఆధునీకరణకు నేషనల్ హైవే అథారిటీ ఆమోదం తెలిపినట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుధవారం కోవూరు పొడుగుపాడులోని చంద్రమౌళి నగర్ లో 23 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

అనంతరం ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరాతీసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా సహకారంతో బుచ్చి ముంబై జాతీయ రహదారి ఆధునీకరణకు నేషనల్ అథారిటీ శాఖ మంత్రివర్యులు ఆమోదం తెలుపుతూ లెటర్ పంపారని తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పథకాలను



సమపాలంలో ప్రజలకు అందిస్తుందని అన్నారు. డీఎస్సీ నిర్వహించని గత ప్రభుత్వంకు మెగా డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత వారికి లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క చంద్రమౌళి నగర్ లోనే రు4. 28 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వారు తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగంపల్లిలో చోరీ కేసు నమోదు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 05/ జనసముద్రం న్యూస్:**

స్థానిక మండలంలోని నాగంపల్లి గ్రామానికి చెందిన ఉద్దగిరి అనంతలక్ష్మి ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గత కొంతకాలంగా కాకినాడలో నివాసముంటున్న అనంతలక్ష్మి, పెన్షన్ తీసుకోవడానికి నాగంపల్లి వచ్చిన క్రమంలో తన ఇంట్లోని ధాన్యం బస్తాలు, ఇతర సామాగ్రి చోరీకి గురైనట్లు గుర్తించి, పోయిన వస్తువుల విలువ సుమారు లక్షా అరవై వేల రూపాయలు ఉంటుందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ వెల్లడించారు.

# ఆదివాసుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ప్రతి జిల్లా కేంద్రానికి సుమారుగా 2 లక్షలు కేటాయించాలి
- గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, ఆగస్టు 05:**

ప్రపంచంలో అందరికంటే ఎక్కువగా దోపిడికి గురి అవుతున్నది గిరిజన ప్రజలే. అందుకు ప్రధాన కారణం విద్యా, ఆర్థిక అసమానతలు, అమాయకత్వం, సామాజిక స్పృహ లేకపోవడం గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినా అవి గిరిజనులకు అందని ద్రాక్ష గానే ఉంది. దీని వలన గిరిజన ప్రజలుమరింతఆర్థికసంక్షోభంలోకినెట్టబడుతున్నారు . గిరిజనుల జీవనోపాధి కోసం జీవించే హక్కు కోసం తమకు రావలసిన హక్కు కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఫలితంగానే 1993 ఆగష్టు 9న అంతర్జాతీయ గిరిజన దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రకటించటమైనదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. మంగళవారంనరసరావుపేటసిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశ నిర్వహించారు.

ఈ నేపద్యంలోనే ఐక్యరాజ్యసమితి కొన్ని అంశాలను గుర్తించిందని వాటిలో

1. స్వయం నిర్ణయాయక హక్కు
2. ప్రభుత్వ జాతీయ కార్య కలాపాలలో పాల్గొనే హక్కు
3. వివక్ష నుంచి స్వేచ్ఛ హక్కు
4. ఒక నిర్దిష్ట, విశిష్ట సమానంగా మనుగడ సాధించేందుకు
5. గిరిజనులకు అవకాశాలు సన్నగిల్లడం, విశిష్టత, విద్య, వైద్యం, సమాచారం, శ్రమ హక్కులు,
6. అభివృద్ధి, ఇతర ఆర్థిక సాంఘిక హక్కులకు, భూమి, ఇతర వనరులపై హక్కులు, 7. స్వంత వ్యవస్థలను నిర్వహించుకునే హక్కులను

ఐక్యరాజ్యసమితి గుర్తించి తీర్మాణం చేయడంలో అన్ని దేశాల సంతకాలు పెట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాల పేరుతో చేస్తున్న చట్టాలు ఎన్ని తెచ్చినా, శాసనాలు, ఎన్ని అమలు చేసినా గిరిజనులకు ఉన్న హక్కులు అమలు పరచటంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన ప్రజలు వారి.. వారి అవకాశాలను బట్టి కొంత మంది అడవులలో వ్యవసాయం చేసుకొంటున్నారు, మరికొంత మంది చిన్న.. చిన్న తండాలను, గూడాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అతి తక్కువ మంది పట్టణాలల్లో నివాసాలుగా ఉంటున్నారు. ఈ విధంగా జీవన విధానంలో మార్పులు వస్తున్నప్పటికీ మన గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడు కోవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని 5వ మరియు 6వ షెడ్యూల్లో గిరిజనులకు భూమిని సొంతం చేసుకునే హక్కు చట్టపరంగా పత్రాలు సైతం కల్పించినప్పటికీ, భూమి పై హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. స్వయం పరిపాలన చేసుకునే అధికారం ఉన్నప్పటికి అదే విధంగా మౌళికమైన అంశాలపైన స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నప్పటికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా, పార్లమెంటు, శాసన సభల్లో ఎలాంటి చర్చలు చేయకుండా అలాంటి విషయాలు గిరిజన ప్రజలకు తెలియకుండా పాలక వర్గాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తున్నఆదివాసులదినోత్సవం కంటితుడుపుగా కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రానికి సుమారుగా 2 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోయ శ్రీను, సహాయ కార్యదర్శి పాలపర్తి వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు మొగిలి అనురాధ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చేగొండపల్లి, సింగన్నపల్లి గ్రామలలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న.. ఏపి స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల ఈ.మనోహర్, ఆగస్టు 05,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, చేగొండపల్లి పంచాయతీ, సింగన్నపల్లి గ్రామలలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి పాల్గొన్నారు, అనంతరం శాప్ డైరెక్టర్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ భరోసా సామాజిక



పింఛన్లు ప్రతినెల రూ.4000/- వికలాంగులకు రూ.6000/- పెంచిన ఘనత కూటమి ప్రభుత్వమని తెలిపారు.

అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ప్రతి విద్యార్థికి రూ. 15000/- రూపాయలు దీపం.2 పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం. 269 అన్న క్యాంటీన్ల ద్వారా రూ. రూపాయలకే పేదలకు భోజనం ఎన్టీఆర్ వైద్య సేవతో పేదలకు ఉచిత వైద్య సేవలు సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షల కుటుంబాలకు ఆర్థిక సహాయం. మత్స్యకారుల సేవలో ఏటా రూ.20000/- రూపాయలుచేస్తున్నప్రభుత్వంమనకూటమిప్రభుత్వం .గతంలో వైసీపీ పాలనలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమం,అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని ఆర్థిక పథంలో నడిపిస్తున్నా మన విజన్ ఉన్నా నాయకుడు, మన ముఖ్యమంత్రి చంద్రన్న సారథ్యంలో ఇప్పటికీ లక్షల కోట్లతో ఎన్నో కంపెనీలు రావడం మన అదృష్టంగా భావించాలని అలాగే నాయకులు, కార్యకర్తలు వివిధ హోదాలో ఉన్నా వారు మన ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, అమలు చేస్తున్నా పథకాలు గూర్చి ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియపరచాలని సూచించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుబ్బ రాంబాబు, బూత్ ఇంచార్జ్ మచ్చిక శివ కృష్ణ, బొరగం బుజ్జిదొర, కొక్కెర రాంబాబు, ముచ్చిక రంజిత్ కుమార్, ముచ్చక యోగి, ముచ్చిక సక్కుబాయి, మీడియం ఆదిలక్ష్మి, కొవ్వాసు శ్రీనివాస్ దొర, జయలక్ష్మి, కసిక విజయలక్ష్మి, చోడే బాలు, తెలుగుదేశం పార్టీ నాయకుడు యారమళ్ళ రాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసి దళిత కాలనీలో అవగాహన సమావేశం కల్పించిన ఎస్ఐ

**అమడగురు జన సముద్రం న్యూస్,05/08/ 2026**

అమడగూరు మండలంలోని మహమ్మదాబాద్ మూడు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేసి మహమ్మదాబాద్ దళిత కాలనీ మారెమ్మ దేవస్థానం ఆవరణంలోనే ఆదివారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో అమడగూరు మండల ఎస్సై గోపాలకృష్ణ పోలీస్ సిబ్బంది ఆమడగూరు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నాయకులు యనమల గంగులప్ప ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సప్పిడి నరసింహులు మండల గౌరవ సలహాదారుల రామాంజులు మహమ్మదాబాద్ దళితవాడ గ్రామస్తులతో రాజ్యాంగంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చట్టాలతో గౌరవించాలి తాగుడుకు. పేకాట నక్క ముట్టి. మొబైల్ ప్రిపేర్ గేమ్ తాగుడకు బానిసలు కాకూడదు ఆడవాళ్లు



మైనర్ బాలికలను వెంటాడి వేధిస్తే పోకేసు నమోదు చేస్తాం జరగబోయే వినాయక చవితి పండుగ సందర్భాల్లో పోలీస్ స్టేషన్ పరిమిషన్ తీసుకోవాలి ఆడవాళ్ళను చిత్రం గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అందరూ ఐకమత్యంతో కలిసి ఉండాలి చిన్న చిన్న సమస్యలకు గలాటు పెట్టుకుని పోలీస్ స్టేషన్ కోర్టువరకు వచ్చి చాలా నష్టపోతారు ఇష్టపడి కష్టపడి చిన్న పిల్లలను బాగా చదివించుకోండి చెడు అలవాట్లకు దూరం ఉండాలి అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి దేవాలయ ప్రవేశాలు ఎవరైనా వ్యవస్థ చూపుతుంటే ఫిర్యాదు చేయాలి

అందరూ కలిసి ఉంటే కలదు సుఖం దళితుల సమస్యల పైన అవగాహన సదస్సులు క్లుప్తంగా వివరించారు

పోలీస్ ఎస్ఐ సిబ్బందికి మొహందాబాద్ దళితవాడ గ్రామస్తులు ఈ సమావేశంలో అవగాహన కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
జనసముద్రం న్యూస్ Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# బీసీలకు సంపూర్ణ రక్షణ కల్పించే చారిత్రాత్మక చట్టంగా బీసీ ప్రొటెక్షన్ బిల్లు రూపుదిద్దుకోవాలి :ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్






జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీసీ ప్రొటెక్షన్ బిల్లు2026పై రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సామాజిక గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం రూపొందిస్తున్న బీసీ ప్రొటెక్షన్ బిల్లు దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని సూచించారు. బీసీలపై జరిగే వివక్ష, దాడులు, అన్యాయాలను అరికట్టేందుకు ఈ బిల్లులో కఠినమైన నిబంధనలు ఉండాలని, బాధితులకు తక్షణ న్యాయం అందేలా ప్రత్యేక న్యాయస్థానాలు, రక్షణ వ్యవస్థ, పునరావాస చర్యలు సమర్థవంతంగా అమలయ్యేలా చట్టాన్ని రూపొందించాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా బీసీల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. బీసీ ప్రజాప్రతినిధులు, సామాజిక వర్గాల ప్రతినిధులు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకొని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఈ బిల్లును మరింత బలోపేతం చేసి త్వరలోనే చట్టంగా తీసుకురావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఆరోపణలు అన్ని అవాస్తవం : మాజీ సర్పంచ్ చంద్రలీల

తూర్పుగోదావరి/ సీతానగరం/
ఆగస్టు 05/ జనసముద్రం న్యూస్ :




తన కుటుంబంపై కోడె మోజెస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రఘుదేవపురం మాజీ సర్పంచ్ ఇంటిమిల్లి చంద్రలీల స్పష్టం చేశారు. బుధవారం సీతానగరం ప్రెస్ క్లబ్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ తన భర్త ఇంట్లో లేని సమయంలో కొందరు దౌర్జన్యంగా దాడి చేసి, తిరిగే తమపైనే కేసులు పెట్టారని ఆరోపించారు. తండ్రి నుంచి కొనుగోలు చేసిన ఇంట్లోనే తాము నివాసముంటున్నామని, దానికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. కేసు కోర్టులో ఉండగానే సామాగ్రి బయటపడేసి బెదిరింపులకు పాల్పడ్డారని, ఆధారాలు ఉంటే కోర్టులోనే చూపించాలని అన్నారు. మీడియా వేదికగా తనపై బురదజల్లుతూ, మద్దతుదారులనుకూడాభయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పసలపూడి గంగరత్నం, ఇంటిమిల్లి రామకృష్ణ, పసలపూడి దివాకర్, రాచర్ల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీకి సిద్ధం మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు




ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఆగస్టు 5:

రానున్న పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు తెలిపారు. ఒంటిమిట్టలోని పార్టీ కార్యాలయంలో బీఎల్ఓ-2లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసి, గ్రామస్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి బీఎల్ఓ-2లు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి కృషి వల్లే ఒంటిమిట్ట మండలంలో బీజేపీ సంస్థాగతంగా ముందుకు సాగుతోందని అభిప్రాయపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అన్నారు.

ముఖ్యంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రూ.1.55 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు, పాడి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలకు ఇవి ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ విస్తరణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, మండల ప్రధాన కార్యదర్శి కత్తి జగదీష్ కుమార్ ఉపాధ్యక్షుడు చింత అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్వీ ప్రతాపరెడ్డి ఉపాధ్యక్షురాలు కోవూరు శివ పార్వతి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య, బూతు లెవెల్ ఏజెంట్లు కట్టా రాజు, రవి కుమార్, రసాల పవన్ కుమార్ పలువురు పార్టీ నాయకులు, బీఎల్ఓ-2లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసాపురం సబ్ రిజిస్టర్ ఆఫీసును సందర్శించిన జిల్లా రిజిస్టర్



నరసాపురం ఆగస్టు 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

నర్సాపురం సబ్ రిజిస్టార్ కార్యాలయన్ని బుధవారం ఉదయం జిల్లా రిజిస్టర్ సిహెచ్ నాగలింగేశ్వరరావు సందర్శించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రిజిస్టార్ గా పనిచేస్తున్నఆయనపదోన్నతి పై ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ జిల్లా రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించి. మొదటిసారిగా నరసాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ సందర్శించారు. సబ్ రిజిస్టర్ జీవన్ బాబుతో పలు విషయాలు మాట్లాడారు.

రిజిస్ట్రేషన్ విధానంపై సబ్ రిజిస్టర్ జీవన్ బాబుతో మాట్లాడారు తొలుత సబ్ రిజిస్టర్ జీవన్ బాబు జిల్లా రిజిస్టర్ సిహెచ్ నాగలింగేశ్వరరావు కు పూల బొకేతో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ నిరంజన్ ఉన్నారు.

# గూడూరు లో అలజడి సృష్టిసైతే ఊరు కునేది లేదు. ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్

నెల్లూరు, ఆగస్టు 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



డి ఎస్సి పై విద్యా శాఖ మంత్రి లోకేష్ విసిరి సవాల్ కు భయ పడి జగన్ అండ్ కో పారి పోయారని గూడూరు ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన బుధవారం గూడూరు పార్టీ కార్యాలయంలో గూడూరు పార్టీ కార్యా లాయం లో విలేకర్లు సమావేశం నిర్వహించారు.

నెల్లూరు జిల్లా గూడూరు లో నిన్న జరిగిన డిఎ స్సి పై మా పార్టీ యవగళం,యువ నాయకుడు రాష్ట్ర విద్యా &ఐటి పరిశ్రమల శాఖ మంత్రి నారా. లోకేష్ పై చేసిన అను చిత వ్యాఖలను పూర్తి గాఖ శీడిస్తూ న్నామని ఎమ్మెల్యే. పా శిం. సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రశాంతం గా నున్న నా గూడూరు నియోజకవర్గం లో అల్లరు, అలజడి సృష్టిస్టి తే ఊరు కొనేది లేదని. నేనుమా పార్టీ కి కట్టుబడి మా నాయకుడు అడుగు జాడల్లో పార్టీ సిద్దాంతలకు లోబడి పని చేస్తామని, గూడూరుకి స్థానికుడని గూడూరు లో చదువు కున్న నని మా పార్టీ జోలికి వస్తే బాగుండదని వైసిపి నాయకులను గట్టిగా హెచ్చరించారు..ఈ రాష్ట్రం లో డి ఎస్సి పరీక్ష వ్రాసి ఉతీర్ణత సాధించిన వారికీ ఉద్యోగాలు ఇవ్వడం మేము చేసిన తప్పు లేక ఉద్యోగాలు ఇవ్వకుండా గతఐదు సంవత్సరాల వైసిపి పరిపాలన లాగ మోసం పూర్తి త మాటలు చేప్పీ మాట మార్చ డం తప్ప ఏమిటి మేము చేసిన తప్పు ఇది రాష్ట్ర ప్రజాలే నిర్ణయంచాలి. రాష్ట్రం లోని ఈ డి ఎస్సిను అడ్డు కోనేందుకు కోర్టు లో 350 పై గా వైసిపి కేసు వేసి కోర్డు ద్వారా చివాట్లు తిన్నా వైసిపి నాయకులకు బుద్ధి రాలేదని ఏద్దేవా చేశారు.రాష్ట్రం లో ఈ మెగా డిఎస్సిద్వారా 16000 మందికి ఉపాధ్యాయులపోస్టు లను భర్తీ చేసి ఉద్యోగా వకాశాలు కల్పించామని ఇది చూసి ఓర్వలేక నే మా కూటమి ప్రభుత్వం పై నిందారోపణలు చేస్తున్నారఅన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో విద్యా రంగా న్ని సర్వ నాశనం చేసిన ఘన చరిత్ర మీద ని అందువలన ఆ సత్య ఆరోపణలు చేస్తున్నారని ఘట్టు గా ఎమ్మెల్యే పాశిం. విమర్శించారు.

# వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాల కల్పనకు వాహనాల ప్రారంభం



నెల్లూరు, ఆగస్టు 5: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 30 మంది వేస్ట్ పిక్కర్స్‌కు చెత్త సేకరణ వాహనాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జెండా ఊపి బుధవారం ప్రారంభించారు ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయకుమార్ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య మాట్లాడుతూ, నవజీవన్ సంస్థ గత 30 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ఆరోగ్యం, విద్య, ఆర్థికాభివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2,059 మంది వేస్ట్ పిక్కర్స్ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

అలాగే దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి సహకారంతో చేతితో పారిశుధ్య నిర్వహణ విధానం నుంచి యాంత్రిక పారిశుధ్య విధానానికి మార్పు తీసుకురావడంలో సంస్థ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాములుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు విక్టోరియా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్, కోఆర్డినేటర్ పెంచలయ్య, సంస్థ ప్రతినిధులు, పి 4 ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పలకలు, బలపాలు , నోటు పుస్తకాలు, పెన్నులు, దువ్వెనలు విద్యార్థులకు అందించిన స్వామి

**- చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి**
**- ప్రధాన ఉపాధ్యాయులు నాగి పోగు పవిత్ర ఆధ్వర్యంలో అతిథి దట్టం. రఘురామయ్య**





రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 05

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుళవారిపల్లి మండలం

పెద్దఓరుంపాడు పంచాయతీ పాపిరెడ్డిపల్లి 02 హెచ్. ప్రభుత్వపాఠశాలలో

దాతలు కడప జిల్లా కడప మండలం చలమారెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు కాపు నాయకులు మరియు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీర అభిమాని కాపు సామాజిక వర్గం సీనియర్ కాపు నాయకులు మరియు ప్రభుత్వ ఉద్యోగులసంఘము నాయకులు ఆదినారాయణ పలకలు బలపాలు దాతలుగా నిలిచారు.

నోటు పుస్తకాలు పెన్నులు దువ్వెనలు దాత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీర అభిమాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబుళవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ పోలి. పాపిరెడ్డినోటు,పుస్తకాలు,పెన్నులుదాతలుగానిలిచారు

విద్యార్థుల అందరికీ దువ్వెనలు దాతలుగా జీవనజ్యోతి ఆనంద నిలయం మేనేజర్ దట్టం రఘురామయ్య దాతలుగా నిలుచుటకు విద్యార్థులు అందరికీ హామీ ఇచ్చారు

సేవే అలవాటుగా మార్చుకున్న చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఈ బహుత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు అలాగే పలకలు అవసరం ఉన్న విద్యార్థులందరికీ పలకలు మరియు బలపాలు మరియు పెన్నులు అందించారు అనంతరం తల్లికి వందనం అందని కడుపేదరిక విద్యార్థులందరికీ ప్రతి నెల 15వ తారీఖున 500 నగదు బహుమతిగా అందించే కార్యక్రమం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల లలో స్వాతంత్ర జెండా ఎగురవేసిన అనంతరం తల్లికి వందనం అందని విద్యార్థులకు నగదు బహుమతిగా జీవన మార్గానికి వెలుగు సూపే జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ద్వారా రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యాప్తంగా తల్లికి వందనం అందని ప్రతి పేద విద్యార్థి దరఖాస్తు చేసుకొని అర్హత కలిగిన వారు 500 నగదు బహుమతిని పొందే అవకాశం కల్పిస్తున్నట్లు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పంపిణీ అనంతరం ప్రధానోపాధ్యాయులు పవిత్ర వారితో మాట్లాడి విద్యార్థుల నగదు బహుమతికి ఆగస్టు 15 రోజున వారి పేర్లు నమోదు చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులతో తెలిపారు

ఆగస్టు నెల పదో తారీకు లోపు రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యాప్తంగా తల్లికి వందనం అందని పేద విద్యార్థులు ప్రతి నెల 500 నగదు బహుమతి పొందే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా తెలిపారు.

# సీఎం సహాయ నిధి ద్వారా రూ.2,01,460/- మంజూరు చేయించిన ఎమ్మెల్యే. బాధితురాలి కుటుంబానికి ఎల్వోసీ పత్రాలు అందజేసిన టీడీపీ నాయకులు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఆగస్టు 5 ద్వారకాతిరుమల ప్రతినిధి.



గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ నరదాల దుర్గమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు వెంటనే స్పందించారు.

బాధితురాలి పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన, కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఓ సి ద్వారా రూ. 2,01,460/- వైద్యం నిమిత్తం మంజూరు చేయించారు.

ఈ సహాయానికి సంబంధించిన ఎల్వోసీ పత్రాలను బాధితురాలి నివాసంలో మాజీ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు చేతుల మీదుగా స్థానిక నాయకులు దుర్గమ్మకు అందజేశారు. అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడేలా అండగా నిలిచి ఆర్థిక సహాయం ఇప్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి, నాయకులకు దుర్గమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు,సీనియర్నాయకులుపెద్దిరెడ్డిసత్యనారాయణ ,సర్నాల సత్యనారాయణ , కొప్పిశెట్టి సత్యనారాయణ , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నరం త్రిమూర్తులు , యూనిట్ ఇన్చార్జ్ రాయపాటి వెంకటేశ్వర రావు , బూత్ ఇన్చార్జులు బొండాడ స్వామి , వీసం నాగబాబు తదితర గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడమే ఏకైక మార్గం

## సీఐ అజయ్ కుమార్

పుల్లలచెరువు, ఆగస్టు 6 , (జనసముద్రం న్యూస్)

భవిష్యత్ తరాల మనుగడకు, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణను ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం పుల్లలచెరువులోని కాటివీరన్న చెరువుకట్ట పై పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హరిత పరిరక్షణలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ నాగరాజు ల ఉత్తర్వుల మేరకు, ఎర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ పర్యవేక్షణలో, పుల్లలచెరువు ఎస్ ఐ సాంబశివరావు సమక్షంలో ఈ డ్రైవ్ చేపట్టారు. చెరువు కట్ట బలపడేలా, పరిసర ప్రాంతాలు పచ్చదనంతో శోభిల్లేలా వివిధ రకాల నీడనిచ్చే ఫల, పూల మొక్కలతో పాటు వేప, రావి, వంటి పలు వృక్ష జాతుల మొక్కలను వరుసక్రమంలో నాటారు. ఈ



సందర్భంగా సీఐ అజయ్ కుమార్, ఎంపీడీవో మరియాదాసు మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రకృతి సమతుల్యత ఎంతో అవసరమని, రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు వృక్షసంపదే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.

చెరువు కట్టలపై మొక్కలు నాటడం వల్ల పరిసరాలు పచ్చగా మారడమే కాకుండా, కట్టలు కోతకు గురికాకుండా బలంగా ఉంటాయని వివరించారు. కేవలం మొక్కలు నాటి చేతులు దులుపుకోకుండా, వాటికి నీరు పోసి, పశువుల బారిన పడకుండా రక్షణ కల్పించి పెద్దచేసే బాధ్యతను కూడా స్థానికులు తీసుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల ప్రాంగణంలోనూ, ఖాళీ స్థలాల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి దానికి దత్తత పద్ధతిలో నీరు పోయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నలగాటి ఆత్మానంద నాయుడు, మండల టీడీపీ నాయకులు మేడికొండలక్ష్మినారాయణ, ఉప్పల హనుమంతరావు, కాయకోకుల ఇదెమ్మ, ఎం లక్ష్మణ, కాయకోకుల యల్లయ్య, బలిగొడుగు కృష్ణమూర్తి, కుడుముల లాలయ్య, స్థానిక పోలీసు సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పెద్దలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నమండ లక్ష్మణస్వామి జయంతి వేడుకలు కోమటితిప్పలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్లవసేన అధ్యక్షుడు కొల్లాటి బాబురావు

మొగల్తూరు ఆగస్టు 5 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిఓ ఎంఎస్ నెంబర్ 144 సాధారణ పరిపాలన జారీ చేసిన జీవో ప్రకారం నరసాపురం నియోజకవర్గం కోమటి తిప్ప గ్రామంలో ఆగస్టు ఏడో తేదీన పొన్నమండ లక్ష్మణస్వామి జయంతిని నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్లవసేన అధ్యక్షులు కొల్లాటి బాబురావు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి నరసాపురం ఆర్డీవో దాసీరాజు కు పంపిన వినతి పత్రంలో కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 7వ తేదీన పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం



హర్షణీయమని పేర్కొన్నారు.

నరసాపురం నియోజకవర్గంలో పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ విగ్రహం కేవలం కోమటి తిప్ప గ్రామంలోని ఉందని అధికారిక కార్యక్రమం ఆగస్టు 7వ తేదీన ఆ గ్రామంలో జరిగేలా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, ఆంధ్రప్రదేశ్ విప్. సభ్యులు, నరసాపురం శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు కొల్లాటి బాబురావు తెలిపారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**- భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి..**

**- భాజపా మండల పార్టీ అధ్యక్షులు దామిశెట్టి సాయి విశ్వనాథ్....**

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ మనోహర్, ఆగష్టు 05,

ఏలూరు జిల్లా ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ టీ నర్సాపురం మండల అధ్యక్షులు దామిశెట్టి సాయి విశ్వనాథ్ పేర్కొన్నారు మండలంలోని మధ్యాహ్నపు వారి గూడెం గ్రామంలో పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనారు.

ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు మండలంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన గెలుపునిచ్చారు ప్రతినెల మొదటి వారంలో మండల సమావేశం జరిగే విధంగా




ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఎప్పటికప్పుడు సరళ యాప్ లో కార్యక్రమాలను పొందుపరచాలని కార్యకర్తలకు ఆయన నిర్దేశం చేశారు మండలంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పూర్తిస్థాయిలో జరిగిందని మండల వ్యాప్తంగా 12 పోలింగ్ బూతులు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు మండల పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ల పరిధిలో ఓట్లు వివరాలను డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ద్వారా పరిశీలించుకోవచ్చునా అన్నారు భారతీయ జనతా పార్టీ నుంచి బిఎల్ఎ 2 గా పని చేస్తున్న వారందరూ మండల పార్టీ కార్యాలయం నందు ఉన్న పోలింగ్ బూత్ల ఓటర్ లిస్టులను తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూర్ణ శేఖర్ జిల్లాకార్యవర్గ సభ్యురాలు శ్రీలత శ్యాంసుందర్ జి రవీంద్ర నాగార్జున రామలింగేశ్వర రావు చిలక వినయ్ తదితరులు పాల్గొన్నారు

# కొలనుపాకలో తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**- అడ్‌హాక్ కమిటీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా గొంగళ్ళ మఠం రాజేంద్రప్రసాద్**

**- ప్రధాన కార్యదర్శిగా సదానిరంజన్ సిద్ధాంతి**

**- 300 మంది అర్చకుల పాల్గొనిక సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణకు శ్రీకారం**

భువనగిరి ఆగస్ట్ 05 (జనసముద్రం)

యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామంలో తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులు ఈ సమ్మేళనానికి హాజరై అర్చకుల సమస్యలు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ధూప దీప నైవేద్య అర్చకులకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సమావేశం

ఏకగ్రీవంగా కోరింది. అర్చకులకు ప్రభుత్వ గుర్తింపు, సామాజిక భద్రత, ఆరోగ్య బీమా, పింఛన్, గౌరవ వేతనం, దేవాలయాల్లో సేవల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు, ఆర్థిక పరిరక్షణ వంటి అంశాలపై పలువురు అర్చకులు విలువైన సూచనలు



చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం దృష్టికి అర్చకుల న్యాయమైన డిమాండ్లను తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. అర్చకుల సంక్షేమం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టి దశలవారీగా ప్రభుత్వాన్ని కలిసి వినతిపత్రాలు సమర్పించడం, అవసరమైతే ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గొంగళ్ళ మఠం రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సదానిరంజన్ సిద్ధాంతి, కోశాధికారిగావిభూదిప్రభులింగంను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల సాధన కోసం పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సమావేశానికి హాజరైన అర్చకులు పరస్పరం ఆత్మీయంగా చర్చించుకుని సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ప్రతి గ్రామంలో ప్రగతి పరుగులు పెడుతుంది..

## ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం, ఆగష్టు 05:

కూటమి ప్రభుత్వం రాకతో వెనుకబడిన పల్నాడు ప్రాంతంలోని ప్రతి గ్రామంలో ప్రగతి పరుగులు పెడుతుందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం రెంటచింతల మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం ప్రతి ఇంటికీ మీ జూలకంటి" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అందిస్తున్న సంక్షేమాన్ని తెలిపే కరపత్రాలను ప్రజలకు అందించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కొనసాగుతున్న సుపరిపాలన గురించి వివరించారు.

స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ..!**

మల్లవరం గ్రామంలో రెవిన్యూ శాఖ నిర్వహించిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి 973 మంది రైతులకు నూతన పట్టాదారు



పాసుపుస్తకాలు అందజేశారు. రైతు సంక్షేమం కోసం కట్టుబడి కూటమి ప్రభుత్వం, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దీప్తి,టిడిపి మండల నాయకులు పోట్ల నరసింహారావు,చపారపు అబ్బిరెడ్డి, గొంతు సుమంత్ రెడ్డి, రామకృష్ణ, మందలపు హనిమిరెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, మేకల బాలయ్య, బాణావత్ కొండా నాయక్, ఎర్రయ్య, కృష్ణ, మౌలాలి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రంగదాముని చెరువు ను పరిశీలించిన

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ రంగనాథ్



జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 6

కూకట్పల్లి రంగధాముని చెరువు వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధానంగా చెరువు అభివృద్ధి గురించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రంగనాథ్ తో చర్చించడం జరిగింది.. అలాగే రాబోయే బతుకమ్మ, వినాయక చవితికి సంబంధించి ఇక్కడ పెద్ద ఎత్తున విగ్రహాల నిమజ్జనం.. బతుకమ్మ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కొన్ని సలహాలు ఆయనకు తెలియజేశారు.. అలాగే పది ఎకరాలు వాటర్ వర్క్స్ మరియు విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్లకు కేటాయించాలని ఇక్కడ నివాస ప్రాంతాలు అధికంగా ఉన్నాయి కాబట్టి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఈ నిర్ణయం తీసుకోవాలని కోరా దీనికి రంగనాథ్ సానుకూలంగా స్పందించి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.. అలాగే చెరువు అభివృద్ధి విషయంలో కూడా త్వరితగతిన పూర్తయ్యేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పోలీసు అధికారులు . హైడ్రా అధికారులు ,వాటర్ వర్క్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram